


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 203 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 30 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 203 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 30 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- తెలుగు సంవత్సరాది ఉగాది
- ఓ ప్రకటన విడుదల చేసిన పవన్ కల్యాణ్
- తెలుగు లోగిళ్లు సిరిసంపదలతో పచ్చగా ఉండాలని ఆకాంక్ష



**పెన్ పవర్ డెస్క్:** తెలుగు సంవత్సరాది ఉగాది. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్ళకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి

వివరాలు 2లో..

# పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా..

## టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సీఎం చంద్రబాబు

- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం
- టీడీపీ కార్యకర్తలు, నేతలకు చంద్రబాబు పార్టీ ఆవిర్భావ దినోత్సవం విషెస్
- 60 వేల మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష అన్న చంద్రబాబు
- తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమేనని వ్యాఖ్య




**పెన్ పవర్ డెస్క్:** తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 60 వేల మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులతో టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని తెలిపారు. టీడీపీ ప్రజల కష్టాల నుంచి ఆవిర్భవించిన పార్టీగా చంద్రబాబు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... “తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ప్రజానికానికి, అభిమానులకు నా ధన్యవాదాలు. వివిధ వర్గాల ప్రజలు రకరకాల పండుగలు జరుపుకుంటారు. కానీ అన్నివర్గాల వారు జరుపుకునే పండుగ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం. నాలుగు దశాబ్దాలుగా పార్టీతో నడుస్తున్న నాయకులు, కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఏ పార్టీకి లేనటువంటి సిద్ధాంతాలతో మనం ముందుకెళు_న్నాం. పదవులు, అధికారం కోసం కాకుండా తెలుగుజాతిని అన్ని విధాలా ముందుంచాలన్న లక్ష్యంతో ప్రజలే ముందు అనే విధంగా పని చేస్తున్నాం. ఆత్మగౌరవ

వివరాలు 2లో..

## కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భానుడి ఉగ్రరూపం...



- మార్చి చివరి నాటికే 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్న ఐఎండీ
- ఏపీలోని 150 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో మార్చి చివరి నాటికే పగటి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. పలు జిల్లాల్లో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఏపీలో సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మారని మధ్యతరగతి స్థితిగతులు

ఎక్కడ చూసినా ఉరుకులు– పరుగులు. కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామాలు...పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ, హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ,మానసిక రుగ్మ తలకు గురవుతున్న మధ్యతరగతి జీవుల ఆర్థిక స్థితిగతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం అతిశయోక్తి మాత్రమే కాగలదు. విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షును మింగేస్తున్నాయి.మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలి తి, అసంతృప్తి కనిపిస్తున్నాయి. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మా ర్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగక మానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి, ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం. తాము ఊహించిన విషయాలు, ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశం పై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావ డం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా సైన్స్ అని చెప్పవచ్చు. ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. అయితే మానవజాతికున్న మేధస్సు మిగిలిన జీవరాశులకు లేకపోవడం వల్ల సమస్త ప్రాణులను, సకల సృష్టిని శాసించగల స్థితికి మానవుడు చేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడు కావడం వల్ల ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులకు తుడిచిపెట్టుకుపోయాయి. ఇలాంటి సం ఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి దోహదం చేసాయి. ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్తంభించిపోయింది. మానవ విజ్ఞానం వల్ల ఈ మహమ్మారికి త్వరితగతిన వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది.మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వల్ల కోట్లాది మంది ప్రజలు మృ త్యువాత పడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగా అభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చి, మరణాల సంఖ్యను తగ్గించాయి.ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యం ఒకశాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99 శాతం జీవరాశులను శాసించ డం, కేవలం మానవ దయాదాక్షిణ్యాల మీద పలు జీవరాశు ల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధిక్యతకు పరాకాష్ఠ గా చెప్పవచ్చు.మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వల్ల అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన మాట వాస్తవం. అనేక రంగాల్లో మానవ మేధ స్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. పంచ భూతాలను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జ యించడంలో మాత్రం వైఫల్యం చెందింది. వార్ధక్యాన్ని నిలువరించి, వయసును తగ్గించడానికి ఏజ్ రివర్సింగ్ పేరిట పరిశోధ నలు జరుగుతున్నాయి. శాస్త్ర పరిశోధనల విషయంలో కూడా ఇకపై సంయమనం పాటించాలి.ఒకవైపు సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మరోవైపు ప్రజాజీవితం సాఫీగా సాగడం లేదు. చాలా దేశాలు పేదరికంతో అలమటిస్తున్నాయి. తినడానికి తిండి, ఉం డడానికి గూడు, తాగడానికి సరైన నీరు దొరక్క అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న అభాగ్యుల ఆర్తనాదాలు శూన్యంలో కలిసి పోతున్నాయి. విద్య,వైద్య సదుపాయాలు లేక ప్రపంచంలో చాలామంది ప్రజలు మిగిలిన ప్రపంచంతో పోటీ పడలేక దైన్యంగా,భారంగా జీవితాలను నెట్టు కొస్తున్నారు. పేదరికంలో మగ్గిపోతున్న దేశాల సంగతి ఈ విధంగా ఉంటే, అభివృద్ధి చెందిన,అభివృద్ధి సాధించిన దేశాల పరిస్థితి మరో విధంగా ఉంది. పెరిగిన కాలుష్యం మనం పీల్చే గాలిని విషతుల్యం చేస్తున్నది.మనం భుజించే ఆహారం రసాయనాలతో నిండి ఉంటున్నది. ఒకవైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది.ఏది ఏమైనప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరిస్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రసాయనాలకు ప్రత్యామ్నాయంగా కాలుష్యానికి తావులేని ఆవిష్కరణలు జరగాలి. ప్రజలకు ఆరోగ్య వంతమైన జీవన విధానం అందించడంలో శాస్త్ర వేత్తలు కృషిచేయాలి. నూతన పరిశోధనల వల్ల ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి. మానవాళికి ఇబ్బంది లేని పరిశోధనలకు ప్రాధాన్యత నివ్వాలి కాలక్రమంలో జరిగిన అనేక మార్పుల వల్ల మానవుడు నేడు ఆధునిక యుగానికి ఆవిష్కర్తగా మారాడు. ఎన్నో సంఘటనలు, ఎన్నో ఆలోచనలు,ఎన్నో పరిశోధనల ఫలితంగా మనిషి ఎంతగా ఎదిగినా ఏదో సాధించాలనే తపనతో నిరంతరం తపించడం అతని నైజం. అయితే మానవ ఎదుగుదలకు సంస్కారాన్ని, వివేకాన్ని,విలువలను జోడించాలి. అలాగే అవినీతి, విపరీతమైన ఆర్థిక అంతరాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయి. ఈ ప్రపంచంలో కొందరు అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతుంటే, మరికొంతమంది జీవితాలు నిరంతరం ఆవేదనాభరితంగా ఉంటున్నాయి. సాంకేతిక విప్లవం తెచ్చిన మార్పులతో వీరి జీవితాలు మారతాయా? ఇలాంటి సమస్యలకు పరిష్కారం ఆలోచించాలి. ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగుపడాలంటే వారి ఆర్థిక స్థితిగతులను మార్చాలి. ఆర్థిక పరిపుష్టితో విజ్ఞాన శాస్త్ర ఫలితాలను సులభంగా అందుకోవచ్చు. జనజీవితాలకు ఆరోగ్య భద్రత, ఆహార భద్రత లేకుండా ప్రపంచంలో ఎంత గా శాస్త్ర విజ్ఞానం పెరిగినా, ఎన్ని ఆవిష్కరణలు జనబాహుళ్యాన్ని ముంచెత్తినా ప్ర యోజనం శూన్యం. ప్రపంచ దేశాలన్నీ ఆహారభద్రతకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, దానిని అందుకునే అవకాశం అందరికీ లేకపోవడం, సైన్స్ ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చినా, సైన్స్ ఆవిష్కరణల ను అందుకోలేని ప్రజల ఆర్థిక పరిస్థితులపై దృష్టిసారించాలి. గగనాన్ని తాకిన విజ్ఞానం ఆర్థిక అంతరాలను అధిగమించాలి. కొందరు ఆకలితో, కొందరు అజీ ర్తితో... కొందరు ఆకాశహర్మ్యాల్లో, మరికొందరు పూరిపాకల్లో నివసిస్తున్నారు. పూట గడవక కొందరు, తరతరాలకు తరగని సంపదతో ఇంకొందరు ఈ ప్రపంచం లో అంతులేని ఆర్థిక అంతరాలతో జీవిస్తున్నంత కాలం మన ఆలోచనలు గగన సీమలో ఉన్నా, వాస్తవం మాత్రం పూరిగుడిసెలో, పేదరికంలో,కటికనేలపై నిద్రించక తప్పదు.సాంకేతిక ఫలాలు అందరికీ అం దాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకునే స్థాయిలో ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలి. భూతలంపై మానవాళి ప్రశాం తంగా జీవించే పరిస్థితులు ఏర్పడాలి.

# పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా..

- మొదటి పేజీ తరువాయి

నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు. నేను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిచాను. రోజురోజుకూ టీడీపీ బలోపేతమవడానికి కార్యకర్తలే కారణం. పసుపు జెండా అంటే ఒక స్ఫూర్తి.

టీడీపీ ఆవిర్భావం ముందు, ఆ తర్వాత అన్న విధంగా తెలుగుజాతిని చూడాలి. సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి వెనకబడిన వర్గాలకు అండగా నిలబడ్డాం. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు రూ.2లకే కిలో బియ్యం, పెన్షన్, జనతా వస్త్రాలు, పక్కా ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. దేశంలో సంక్షేమ యుగాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆరే. తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించడంతో పాటు మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆస్తిలో వాటా హక్కు కల్పించింది టీడీపీ. టెక్నాలజీని అందిపుచ్చుకుని అవకాశాలు సృష్టించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా ఉండి జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించింది. ఇది మన తెలుగుజాతికి గర్వకారణం. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడ్డామంటే దీనికి కార్యకర్తల త్యాగాలు, పోరాటాలే కారణం. 2019 తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరింపులు, అరెస్టులు వంటి చర్యలతో భయోత్పాతం సృష్టించినా కార్యకర్తలు జెండా వదల్లేదు. గొంతుపై కత్తిపెట్టి చంపుతామన్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారంటే...అలాంటి కార్యకర్తలు ఉండటం పార్టీకే గర్వకారణం. 43 ఏళ్ల చరిత్రలో ఎంతో మంది నాయకులను పోగొట్టుకున్నాం. పరిటాల రవి, ఎర్రన్నాయుడు, లాల్ జాన్ బాషా, బాలయోగి, కోడెల శివప్రసాద్ లాంటి గొప్ప నాయకులను కోల్పోయాం. త్యాగాలు, పోరాటాలు టీడీపీకి కొత్తకాదు. ఏం చేసినా రాష్ట్రం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ కేడర్ నిలబడ్డారు.

ఈసారి మహానాడును కడపలో నిర్వహించబోతున్నాం. పేదలకు అండగా నిలవాలని ఎన్టీఆర్ ఎప్పుడూ అంటుండేవారు. ఆ ఆశయ సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా బాగున్నవారు అట్టడుగున ఉన్నవారికి సహకారం అందించి పైకి తీసుకురావడం. కోటి సభ్యత్వాలు అనేది అసాధారణ రికార్డ్. పార్టీ సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం. కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాకంక్షలు తెలపడమే కాదు.. వారికి జన్మంతా రుణపడి ఉంటాను. పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా. కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష. తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమే" అని చంద్రబాబు అన్నారు.

# కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భానుడి ఉగ్రరూపం...

- మొదటి పేజీ తరువాయి

నమోదవుతున్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఏపీలోని 150కి పైగా మండలాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని ఐఎండీ తెలిపింది. హీట్ వేవ్స్ కారణంగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వివరించింది. కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది. ఎస్.కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టువెల్ల డించింది. కోస్గి, మిళియాపుట్టు, తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొంది.

గుంతకల్లు, గోపాలపురం, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, మచిలీపట్నం, నరసరావుపేట, ఏలూరులో 40 డిగ్రీల వేడిమి నమోదైనట్టు ఐఎండీ వివరించింది.

## చీరాల, బాపట్ల మధ్యలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు: ఏపీ పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్

కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా మంజూరైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్‌లో అధునాతన సదుపాయాలు కల్పించి, మరింత సుందరంగా తీర్చిదిద్ది బ్లూ ఫ్లాగ్ బీచ్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా అడవిపల్లెపాలెం గ్రామంలో మంత్రి కందుల దుర్గేశ్ వీ వాటర్ స్పోర్ట్స్ ప్రాజెక్టును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికామన్నారు. అందులో భాగంగా వి రిసార్ట్స్ పేరుతో బాపట్లలో అధునాతనమైన రిసార్ట్స్ నిర్మించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టి, భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేసి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నందుకు అధినేత సందీప్‌ను మంత్రి అభినందించారు.

చాలా మంది రిసార్ట్స్ ఏర్పాటుకే పరిమితం అవుతారు కానీ ఇలాంటి యాక్టివిటీస్ ప్రవేశపెట్టడం అరుదన్నారు. త్వరలోనే చీరాల–బాపట్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్‌గా చేసేందుకు సన్నాహాలు చేస్తామని మంత్రి తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట వేస్తామన్నారు.రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంత పర్యటనకు వస్తే రెండు మూడు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, చుట్టూ ఉన్న ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు బీచ్, అగ్రి, మెడికల్, అడ్వెంచర్, స్పోర్ట్స్, వెల్‌నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం కలుగుతుందని మంత్రి దుర్గేశ్ అన్నారు.

# తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను

అందించే మంచి పాలన ఏపీలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న: మంత్రి నారా లోకేశ్

- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం
- టీడీపీ ఆవిర్భావ సభలో మాట్లాడిన ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతానన్న లోకేశ్
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది పార్టీ విధానమని వెల్లడి
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించాలని విజ్ఞప్తి



పసుపు జెండా మనకు ఎమోషన్... 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూశాం. మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేశ్ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్.

### కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం..

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేశారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43 ఏళు ్లగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్..

సమాజమే దేవాలయం–ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్... దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్... తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టీడీపీ. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టీడీపీ. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టీడీపీ. బీసీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టీడీపీ. కుల వివక్ష లేకుండా చేసింది టీడీపీ అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

### మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!

మనకి గల్లీ రాజకీయాలు తెలుసు–ఢిల్లీ రాజకీయాలు తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టీడీపీ. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడంలో మన కృషి ఉంది. జీఎంసీ బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాం. తెలుగుదేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రస్ లేకుండా పోయారని నారా లోకేశ్ అన్నారు.

### అరాచకానికి ఎదురొడ్డాం... ప్యాలెస్‌లు బద్దలుకొట్టాం..

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుంచి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయంపై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని లోకేశ్ తెలిపారు.

### పేదరికం లేని సమాజమే టీడీపీ లక్ష్యం..

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. త్వరలోనే పీ4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుందని మంత్రి లోకేశ్ చెప్పారు.

### కార్యకర్తలకు తగిన గుర్తింపును ఇస్తాం..

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టీడీపీ. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో 1,78,041 సభ్యత్వాలు... రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మొత్తం 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టీడీపీ. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

### పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా..

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్లాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని లోకేశ్ తెలిపారు.

### రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు..

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూంలో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి. ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని యువనేత నారా లోకేశ్ పేర్కొన్నారు.



# ఆక్రమణకు గురి అవుతున్న ప్రభుత్వ భూములు.

- సెరికల్చర్ ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగితే సహించబోము.
- సెరికల్చర్ ఏఎస్ఓ సన్యాసిరావు.

**అరకులోయ పెన్ పవర్ 29 :**ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలో ప్రధాన రహదారికి అనుకొని అల్పగ్రేసి హోటల్ సమీపంలో సెరికల్చర్ ప్రభుత్వ భూములను కొంతమంది గిరిజనుల అండ దండాలతో ఆక్రమణకు గురి అవుతున్నాయని సెరికల్చర్ ఏఎస్ఓ సన్యాసిరావు శనివారం ఒక పత్రిక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బళ్ళుగూడ గ్రామానికి సంబంధించి గిరిజనులు కొంతమంది గిరిజన నేతరులకు కట్టబెట్టడానికి సరికల్చర్ భూములు రాత్రి వేళలో షెడ్డులు పాకలు వేసి ఆక్రమించుతున్నారని సెరికల్చర్ ఏఎస్ ఓ సన్యాసిరావు తెలిపారు. 2016 సంవత్సరంలో ఇలాంటి ఆక్రమణదారుల నుండి అడ్డుకొని నోటీసులు సైతం ఇచ్చామని, ప్రభుత్వ భూములు కాపాడుకున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు సుమారు పదిమంది వరకు రాత్రి వేళలో ఆక్రమిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కిల్లో దొన్నుకు సంబంధించిన హోటల్ లీజుకు తీసుకున్న దేముడు కుమారుడు సతీష్ గిరిజనులతో కుమ్మక్కై సెరికల్చర్ ప్రభుత్వ భూములను రాత్రి వేళలో ఆక్రమించుకుంటున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆక్రమణదారులపై అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఫిర్యాదు చేసి ఉన్నామని ఏఎస్ఓ సన్యాసిరావు తెలిపారు. సెరికల్చర్ ప్రభుత్వ భూములను రాత్రి వేళలు ఆక్రమిస్తున్న అక్రమణదారుల నుండి నిర్మణం సామాగ్రిలను స్వాధీన పరుచుకున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సరికల్చర్ భూములు జోలికి వస్తే ఉన్నత అధికారుల దృష్టికి ఫిర్యాదు చేస్తామని సంబంధిత అధికారులకు తెలియపరుస్తామని ఆయన స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణం పనులను నిలుపుదల చేయకపోతే వారికి నోటీసులు జారీ చేస్తామని, అలాగే కోర్టులను సైతం ఆశ్రయిస్తామని అరకులోయ సెరికల్చర్ ఏఎస్ఓ సన్యాసిరావు ఒక ప్రకటనలో హెచ్చరించారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## నూతన తెలుగు సంవత్సరాదిని పురస్కరించు కొని శాస్త్రోక్త పూజలు,వేదపారాయణ మంత్రోచ్ఛర ణల నడుమ అత్యంత వైభవంగా

### ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నేడు విశ్వావసు నామ ఉగాది వేడుకలు

### హాజరుకానున్న రాజకీయ, అధికార ప్రముఖు లు కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్టణం, మార్చి 29** :స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ఆదివారం ఉదయం నుంచి విశ్వావసు నామ ఉగాది వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. వేడుక లకు రాజకీయ, అధికార ప్రముఖులను, ప్రజల ను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9.00 గంటలకు వేడుకలు ప్రారంభంకా నున్నాయని, నూతన తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకొని శాస్త్రోక్త పూజలు, వేదపారా యణ మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభ వంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసి నట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేద పండితులు వేదపారాయణం, పంచాగ శ్రవణం, వేద పండితుల ఆశ్వీరచనం, కవిసమ్మేళం ఉం టుందన్నారు. ఉగాది పచ్చడితో పాటు ఇతర సంప్రదాయ ప్రసాదాలను ప్రజలకు అందించేం దుకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. వివిధ పాఠశాల విద్యార్థులు, కళాకారుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, విశ్వా వసు నామ సంవత్సర విశేషాలను పంచాంగక ర్తలతో పాటు,కవులు వివరించనున్నారని, అధి కారులు, రాజకీయ ప్రముఖులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు ఆశీలయ్యేందుకు వీలుగా, వేడుకలను వీక్షించేందుకు అనువుగా ఏర్పాట్లు చేశామని వివరించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి, విశాఖపట్టణం ఆర్డీవో కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నట్లు వెల్లడించా రు. ప్రజలు, అధికారులు, రాజకీయ ప్రముఖు లు, విద్యార్థులు ఉగాది వేడుకల్లో భాగస్వా మ్యం కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# పార్వతీపురం పురపాలన గాలికి...!



- అభివృద్ధిని పక్కన పెట్టి క్యాంపు రాజకీయాల్లో కూటమి, వైసిపి పార్టీలు
- కాంగ్రెస్ పాలనలోనే పార్వతీపురానికి మంచి జరిగింది
- మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, మార్చి -29,** పార్వతీపురం పురపాలనను గాలికి వదిలేసారని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గ చైర్మన్ సిరిసుపల్లి సాయి శ్రీనివాస్, జిల్లా నాయకులు కోలా కిరణ్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోకి అడుగు పెట్టేందుకే అసహ్యం వేస్తోందన్నారు. అపారిశుద్ధ్యంతో దుర్గంధంతో అపరిశుభ్రంగా ఉందన్నారు. భవనం పై పెచ్చులు ఊడి ఎప్పుడు కూలుతుందో అన్న భయం గొలుపుతోందన్నారు. అప్పటి మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు సహాయ సహకారాలతో అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్గీయ నరసింహ ప్రియా థాట్రాజ్ పాలనలో రూ. 76.51 లక్షల ఐడిఎస్ఎంటి నిధులతో 2008లో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించారన్నారు. ప్రస్తుతం ఆ షాపింగ్ కాంప్లెక్స్ నిరాధారణకు గురైందన్నారు. బినామీ వ్యక్తుల చేతుల్లోకి షాపులు వెళ్లాయని ఆరోపించారు. షాపు ఒకరి పేరున తక్కువ అద్దెకు మున్సిపాలిటీ నుండి తీసుకొని మరొక మారు వ్యక్తికి అధిక అద్దెలకు వాటిని కొంతమంది ఇచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్షణమే బినామీలను ఏరివేసి, షాపింగ్ కాంప్లెక్స్ కు మరమ్మతులు చేపట్టి, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీకి తాగునీరు, మున్సిపల్ కార్యాలయ నిర్మాణం, మార్కెట్ల నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి పనులు కాంగ్రెస్ పాలనలోనే జరిగాయన్నారు. ఏదైనా పార్వతీపురానికి మంచి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని అన్నారు. ప్రస్తుతం పౌరపాలన గాలికి వదిలేసి వైసిపి, కూటమి పార్టీలు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల పదవుల కోసం క్యాంపు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఉన్న అతి కొద్ది కాలానికి పదవుల పందేరం ఆడుతున్నారన్నారు. తమ వార్డులకు మంచి చేస్తారని ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాలను వమ్ము చేస్తూ అభివృద్ధి మంత్రంతో ఇదే అదునుగా కౌన్సిలర్లు జంపింగ్ జిలాని ఆటలు ఆడుతున్నారని ఆరోపించారు. జరుగుతున్న తతంగమంతా ప్రజలు చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. పదవుల పందేరం పై పెట్టే దృష్టి, కనబరిచే ఆసక్తి మున్సిపాలిటీ బాగు కోసం చేయాలని హితువు పలికారు. కుళాయిల్లో రోజు తాగునీరు ఇవ్వలేని దుస్థితి బాధాకరమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజు మున్సిపల్ కులాల్లో తాగునీరు ఇచ్చేవారన్నారు. టిడిపి, వైసిపి, కూటమి పాలనలో పార్వతీపురం ప్రజలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదన్నారు. అలాగే చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు కలగానే మిగిలిందన్నారు. ఇక మున్సిపాలిటీ అభివృద్ధి, ఉద్యోగ కల్పన ఇవన్నీ నీటి మీద రాతలేనని ఆరోపించారు. పాలకులు ఎప్పుడైతే పదవుల పందేరంలో ఉన్నారో, కొంతమంది మున్సిపల్ అధికారులు, సిబ్బంది దొరికిందే తడవుగా అన్నట్లు... వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ పురపాలనపై దృష్టి సారించి, గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టాలని కోరారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు డ్రోన్లు వినియోగించాలి



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్ , మార్చి 29 :** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు డ్రోన్లు విస్తృతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం ఎక్కడా ఉండరాదని అన్నారు. నాటు సారా తయారీ సైతం ఉండకుండా పక్కాగా పర్యవేక్షణ జరగాలని ఆయన స్పష్టం చేశారు. అసైన్డ్ భూములలో ఎవరైనా నాటు సారా తయారు చేస్తే పట్టాలు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ పనితీరు మరింత మెరుగు కావాలని ఆయన ఆదేశించారు.

అటవీ ప్రాంతంలోను నాటు సారా తయారీ వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షణ జరగాలని అటవీ శాఖ అధికారిని ఆదేశించారు. మందుల దుకాణాలలో వివిధ రూపాల్లో మందుల విక్రయాలు, కాలం చెల్లిన మందులు విక్రయాలు జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో మందుల వినియోగం రిజిస్టర్ పక్కాగా ఉండాలని ఆయన చెప్పారు.

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత నెల 288.255 కిలోల గంజాయి పట్టివేయడం జరిగిందన్నారు. 394 పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేశామని వివరించారు. ప్రతీ రోజు డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన తెలిపారు.

జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి డి ఆశా మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలో నాలుగు మందుల దుకాణాలపై దాడులు నిర్వహించామని, మూడు దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపడాన్ని గుర్తించామని వాటి లైసెన్స్ లను రద్దు చేశామని తెలిపారు.

జిల్లా ఎక్సైజ్ అధికారి త్రినాథ రావు మాట్లాడుతూ జిల్లాలో నవోదయం కార్యక్రమం క్రింద 137 గ్రామాలను గుర్తించామన్నారు. 168 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 74 గ్రామాల్లో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశామని వివరించారు. ఒడిశా అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించుటకు సమన్వయం చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఈగల్ టీమ్ అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్ లను ఈ సందర్భంగా విడుదల చేశారు.

ఈ సమావేశంలో ఏఎస్ పి అంకిత సురానా, డిప్యూటీ కలెక్టర్ డా. పి ధర్మచంద్రా రెడ్డి, పాలకొండ డిఎస్ పి ఎం రాంబాబు, జిల్లా అటవీ అధికారి జిపిపి ప్రసూన, జిల్లా రవాణా అధికారి టి దుర్గా ప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి. వాగ్దేవి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఎస్ కృష్ణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, ఈగల్ టీమ్ ఇన్స్పెక్టర్ కల్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నాటుసారాకు వ్యతిరేకంగా ప్రచార రథం








**చింతపల్లి పెన్ పవర్ మార్చ్ 29 :**-నవోదయం- 2.0 కార్యక్రమం లో భాగంగా ఈరోజు గూడెం కొత్త వీధి మండలం లో అసరాడ పెదవలస, రొంపుల, చింతపల్లి మండలం లో లమ్మసింగి, తాజంగి, లోతుగెడ్డ జంక్షన్ కొయ్యురు లో పరదేశీపకాలు, బంగారంపేట గ్రామం లో ప్రచారారథం ఏర్పాటు చేసి నాటుసారాకు వ్యతిరేకంగా అవగాహన కలిగించడమైంది, నాటుసారా తయారు చేసిన, అమ్మిన ఆంధ్రప్రదేశ్ ప్రోహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. నాటుసారా సంబంధిత ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేయాలి అని చెప్పటం జరిగింది, ఆంధ్రప్రదేశ్ ను నాటుసారా రహితంగా తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం- 2.0 కార్యక్రమానికి అందరూ సహకరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జెకుర్మారావ్ చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు మరియు సిబ్బంది, పీసా సభ్యులు గ్రామ సర్పంచ్ గ్రామప్రతినిధిలు,ఇతర పెద్దలు పాల్గొన్నారు

## బీసీ కార్పొరేషన్ ఋణ మేళాకు విశేష స్పందన



**పెన్ పవర్,వంగర మార్చి 29:**మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు శనివారం నిర్వహించారు.నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు.మండలంలో 307 మంది దరఖాస్తు చేసుకున్నారు.80 యూనిట్లు మంజూరు చేయగా వాటిలో బీసీకి 56,ఈ బీసీకి 3,కాపు కార్పొరేషన్ కు 21, కేటాయించారు.అభ్యర్థులకు బ్యాంకులు వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఇంటర్వ్యూలకు హాజరు కాని వారు ఏప్రిల్ 2న తమ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో త్రినాధ తెలియజేశారు.,ఏపీజీవీబీ బీ.ఎం సుగుణ రావు, ఎస్బిఐ ఎఫ్. ఓ నరేష్, జూనియర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, ఇంటర్వ్యూల నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం.



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది.గూడెం సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29వ తేదిన స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించి బడుగు,బలహీన వర్గాల ప్రజలకు,మారుమూల గిరిజన ప్రజల అభివృద్ధి కోసం పార్టీని స్థాపించి,అనేక అభివృద్ధి కార్యక్రమలను చేసిన పార్టీ గా ప్రజల మన్ననలను పొందిందని అన్నారు.అదే ఆశయాలు అదే బడుగు బలహీన మరియు గిరిజన ప్రజలకోసం ఎన్టీ రామారావు యొక్క ఆశయాలను కొనసాగిస్తూ ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చాంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొర్రా బాలరాం, మాజీ జెడ్పిటిసి సభ్యులు, క్లస్టర్ ఇంచార్జ్ గంటా నళిని కృష్ణ పార్టీ ని ఉద్దేశించి పలు మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యులు పసుపులేటి నాగమణి,మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, సియర్ నాయకులు ముక్కలి వాసుదేవరావు,గొర్లె నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు అంపురంగి చంటిబాబు, ముక్కలి నారాయణమ్మ, మొట్టడం వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక టిడిపి కార్యాలయంలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**గాజువాక పెన్ పవర్, మార్చి 29:**విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 43వ వసంతలు పూర్తి అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సమావేశంలో ప్రసాద శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవాడికి కూడు గూడు మరియు బట్ట నివ్వాలని లక్ష్యంతో భారతదేశ చరిత్రలోనే పార్టీని స్థాపించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ కి దక్కిందని అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్ర ప్రజల అభ్యున్నత పని చేసినది అన్నారు చంద్రబాబు నాయకత్వంలో కూటమి పెద్దలు సహకారంతో ప్రజా రంజకమైన పరిపాలన ఈ రాష్ట్రానికి అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్టీల్ టిఎన్టిసి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్ సైని రామారావు జిల్లా పార్టీ కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస వర్మ సింగూరు అనంత బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్ పోతిన వెంకటేశ్వరరావు గాజువాక తెలుగు యువత నాయకుడు బలగా బాల నాయుడు అధ్యక్ష 64వ అధ్యక్షుడు కొవ్వూరు హరికృష్ణ 69 వ వార్డు ఇన్చార్జ్ అక్కిరెడ్డి శ్రీనివాసరావు 72వ ఇంచార్జ్ అక్కిన లక్ష్మణరావు బీసీ సెల్ డైరెక్టర్ అంగ కృష్ణ రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు చెరుకురీ నాగేశ్వరరావు , పంచదార ఉగ్రం కున వెంకట్రావు పెద్దాడ గాంధీ కనితి సన్యాసమ్మ పెద్దాడ సరోజినీ నమ్మి పుష్పలత టీడీపీ నాయకులు ఉషారాణి

# బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే టిడిపి పుట్టింది..

### రాష్ట్ర విప్ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం..





**కురుపాం,పెన్ పవర్,మార్చి - 29,**బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తెలుగు దేశం పార్టీ పుట్టింది రాష్ట్ర విప్ ,కురుపాం ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి అన్నారు.ఆమె ఆధ్వర్యంలో శనివారం కురుపాం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో
ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయంలో
పార్టీ జెండా ఆవిష్కరించీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలంకరణ చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగు దేశం ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ అంచెలంచెలుగా అభివృద్ధి పై పార్టీ వీడియో నాయకులు ,కార్యకర్తలు తో కలసి వీక్షించారు. పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని ,తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. అందరుకీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే సీనియర్ కార్యకర్తలు బిడ్డిక కడాయి ,కోటి ,ఆనంద్ ,రామారావు ,బోడేపు లక్ష్మణ్ ,కిమిడి వెంకటరావు లను శన్మానించారు
ఎఎంసి చైర్మన్ కద్రక కళావతి ,మండల కన్వీనర్ కెవికొండయ్య ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వుల లావణ్య,మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ ,మాజీ ఎంపీపీ రమణమూర్తి ,తెలుగు దేశం పార్టీ నాయకులు వెంకటరావు, రమేష్ ,రామకృష్ణ, చిరంజీవి, చంటి ,దుర్గా రావు , కార్యకర్తలు పాల్గొన్నారు

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లు పంపిణీ:**

గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులు కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేసిన మొత్తం రూ 4,26000/-ల చెక్కు లను రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి చేతుల మీద గా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## చెక్కల మద్ది గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి





● చెక్కలమద్ది గ్రామస్తుల డిమాండ్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చ్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయితీ చెక్కలమద్ది గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చెక్కలమద్ది గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.చెక్కల మద్ది గ్రామంలో సుమారు 45-50 కుటుంబాలు ఉన్నాయని 180-190 జనాభా మంది వరకు ఉన్నారని అధిక శాతం మంది పిల్లలు ఈ గ్రామంలోనే ఉన్నారని తెలిపారు. ఏనుగుబయలు గ్రామంలో ఏటువంటి జనాభా కానీ పిల్లలు కానీ లేరని ప్రభుత్వం యొక్క నివేదిక ప్రకారం సుమారు 150 పైబడి జనాభా కలిగి ఉండాలని పిల్లలు సుమారు 20-25 మంది ఉండాలని తెలిపారు. ఎటువంటి జనాభా లేని ఏనుగుబయలు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం యధావిధిగా ఉంటుందని సూపర్వైజర్లు తెలిపారని తెలిపారు.28వ తేదీన దుప్పుల వాడ సెక్టార్ సూపర్వైజర్ మోహిని, దారకొండ సెక్టర్ సూపర్వైజర్ కృష్ణకుమారి, మహిళా పోలీస్ పద్మ చెక్కల మద్ది గ్రామానికి వచ్చి వారితో మాట్లాడారు నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని వారికి తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ జనాభా లేని ఏనుగుబైలు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసి జనాభా కలిగిన చెక్కలమద్ధి గ్రామంలో ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని అన్నారు. చెక్కలమద్ది గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పాడేరులో స్పందన కార్యక్రమంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. మా గ్రామానికి మినీ అంగన్వాడీ కేంద్రం ప్రకటించే వరకు పిల్లలను ఏనుగుబైలు అంగన్వాడీ కేంద్రానికి పంపించమని,అంగన్వాడీ సరుకులు తీసుకోమని గ్రామస్తులు తెలిపారు.చెక్కల మద్ది గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని గ్రామస్తులు కిల్లో లైకాన్,కిల్లో ఆనంద్, ఎం వసుధన్,కే.గౌరీ, కె.లోబ్బు తదితరులు కోరుతున్నారు.

## గొన్నా కళాశాలలో క్రైమ్ ఇన్ లవ్ మూవీ పోస్టర్ విడుదల






**గాజువాక: పెన్ పవర్, మార్చి 29**

ఫిల్మ్ నెస్ట్ బ్యానర్ లో చిత్రీకరిస్తున్న క్రైమ్ ఇన్ లవ్ అను థియేట్రికల్ మూవీ తొలి టైటిల్ పోస్టర్ను గొన్నా కాలేజ్ ఫేర్వెల్ పార్టీ లో కాలేజ్ యాజమాన్యం చేతుల మీదుగా ఆవిష్కరణ చెశారు.

ఈ సందర్భంగా కాలేజ్ యాజమాన్యం మాట్లాడుతూ ఈ చిత్రంలో స్టూడెంట్ చందు హీరోగా వెండి తెరకు పరిచయం అవడం సంతోషంగా ఉందని, క్రైమ్ ఇన్ లవ్ మూవీ అందర్నీ అలరిస్తుంది అని అన్నారు. హీరో మాట్లాడుతూ నా మొదటి చిత్రం

క్రైమ్ తొలి టైటిల్ పోస్టర్ను నేను చదివే మా కాలేజ్ లో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని హీరో చందు అన్నారు.ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు ఉదయ్ కుమార్, హీరోయిన్ నిహారిక , యాక్టర్స్ రుక్మేష్, సుప్రియ, సినిమాటోగ్రాఫర్స్ ఉదయ్ కుమార్ , శ్రీ ధనుష్, మరియు బత్తిన సూర్య నారాయణ, గుంటముక్కల దుర్గ ప్రసాద్, కాలేజ్ యాజమాన్యం జి. హేంచంద్ నాయుడు సెక్రటరీ జి.పూర్ణ ట్రెజరీ డాక్టర్. పి. స్.న్. మూర్తి ప్రిన్సిపాల్ సి. భారతి అకాడమిక్ ఇంచార్జ్.

డాక్టర్.బి. ఓం నమశివాయ ఎం బి ఏ హెచ్ ఓ డి అండ్ అండ్ టి పి ఓ డాక్టర్ .వి. ప్రభు కరుణ బిపిఈడి ప్రిన్సిపల్.కె.వి. గణేష్ డిప్లొమా ఇంచార్జ్ డాక్టర్ కే.కే శర్మ ఏ ఓ

డాక్టర్ .సిహెచ్ .వి. కిషోర్ హెచ్ ఓ డి బి ఎస్ అండ్ హెచ్ డిపార్ట్మెంట్.

ఎ. వి. ప్రసాద్ హెచ్ ఓ డి సివిల్ డిపార్ట్మెంట్. వై. సురేష్ మెకానికల్ హెచ్ ఓ డి డిపార్ట్మెంట్.

జి. ధనలక్ష్మి హెచ్ ఓ డి ఈ ఈఈ డిపార్ట్మెంట్. ఎమ్. నాగరాజు ఇంచార్జ్ %జూజు% ఎస్ ఈ హెచ్ ఓ డి డిపార్ట్మెంట్.

బి. విజయలక్ష్మి ఇన్చార్జి ఈ సి ఈ హెచ్ ఓ డి డిపార్ట్మెంట్.

మహేష్ , ఎం బి ఏ ఫ్యాకల్టీ..పాల్గొన్నారు. ఈ చిత్రానికి సహాయ సాకారం అందించిన భూమి రెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## రింతాడ కేంద్రంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల క్లస్టర్ ఇంచార్జ్ వాడేలు పాండురాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పంచాయితీ కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వాడేలు పాండురాజు మాట్లాడుతూ అప్పటి పాలక పక్షాల నిరంకుశ, ఏకపక్ష పరిపాలనను నియంత్రించేందుకు బడుగు బలహీన, పేద ప్రజలను, మారుమూల గిరిజన ప్రజల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కొరకు 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి విశేష కృషి చేశారు అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోనే కాకుండా జాతీయ రాజకీయాలలోనూ ఎంతో ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుందని తెలిపారు. ఎన్టీ రామారావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్టీ రామారావు యొక్క ఆశయాలకు అనుగుణంగా, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాగిన రంగారావు, ఎస్ సంజీవరావు, రాజప్ప, రాజు బాబు, ఎం సుబ్బారావు, తగ్గి శ్రీరాములు,
యు.సత్యనారాయణ, గంధం భీమరాజు, కోటా నూకరత్నం, పిండి సత్తిబాబు, సాగినాడు నడిపి పడాల్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారిని దర్శించుకున్న మేయర్ దంపతులు

- శ్రీ విశ్వవసు నామ సంవత్సరం లో "ఉన్న"త పదవి లో కొనసాగాలని కోరుతూ
- శుభాకాంక్షలు తెలియజేసిన ఆలయ కమిటీ,అభిమానులు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం మార్చ్ 29::**మేయర్ గొలగాని హరి వెంకట కుమారి.శ్రీనివాస్ దంపతులు నూకాలమ్మ పండుగ మహోత్సవం సందర్భంగా పాత ఆరిలోవ లోని శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ దేవాలయంలో శనివారం అమావాస్య ,ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లోకమాత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారికి పూజలు చేశామని, నూకాలమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని అలాగే నగరాభివృద్ధి జరిగేటట్లు చూడాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కు స్థానిక ప్రజలు శ్రీ విశ్వవసు నామ సంవత్సరం, ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నత స్థాయిలో మేయర్ కొనసాగాలని సందర్భంగా మేయర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 73వ వార్డులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



**గాజువాక:పెన్ పవర్, మార్చి 29**

జి.వి.ఎం.సి 73వవార్డు పరిధి కణితి రోడ్డులో గాజువాక నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మొదట పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీలో ఆవిర్భావం నుంచి సేవలు చేస్తున్న సీనియర్ నాయకులూ చేతుల మీదగా పార్టీ పతాకావిష్కరణ చేశారు ..కార్యక్రమం అనంతరం స్థానిక విధి వ్యాపారులకు , తోపుడు బండ్ల వర్తకులకు మజ్జిక పంపిణి చేసారు ..ఈ కార్యక్రమంలో వార్డ్ సీనియర్ నాయకులూ కరణం పెంటారావు , అజయ్ కుమార్ , గార గోపి ,లక్ష్మి నారాయణ , పచ్చి కూర అప్పారావు , కురందాస్ కృష్ణ. పంపన శ్రీను , మద్దన లక్ష్మి నారాయణ , కొలగాని శ్రీనివాస్ ,కిషోర్ ,బీరకా శంకర్ , రమేష్ , సోమి నాయుడు ,బాబ్జి ,గాంధీ ,వార్డు మహిళా అధ్యక్షురాలు ఎం రాణి , జ్యోతి , ప్రమీల , సంతోషిణి ,సత్య ప్రియ అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ...

# ఘనంగా టి డి పి ఆవిర్భావ దినోత్సవం

**డుంబ్రిగూడ, పెన్ పవర్,మార్చి29:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ను ఎగురవేసి 43 వా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ పేదల,సామాజిక, బడుగు బలహీన వర్గాలకు అక్కున చేర్చుకొని పేదల ఆకలి తీర్చేందుకు మన ప్రియతమ నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించారు అని అన్నారు. అప్పటి నుండి ఎప్పటికీ పేదల కోసం పాటు పడే పార్టిగానే ఉంది అని అన్నారు.పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు,మాజీ ఎంపిపి కొర్ర దాన్నేరావు,అరకు మాజీ సర్పంచ్ వెంకటరావు, టి న్ టి యు సి మండల అధ్యక్షుడు మంద్యగురు స్వామి,మండల సీనియర్ నాయకులు,మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టినది తెలుగుదేశం పార్టీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చ్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పెదవలస పంచాయతీ ప్రధాన కూడలిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జీలు, సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మొదట తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి పాటుపడాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజా పరిపాలనను అందించి ఎన్టీ రామారావు ప్రజల మన్ననాలను పొందారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన పార్టీగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. అలాగే ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన లక్ష్యసాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశేష కృషి చేస్తున్నారని, ఆయన ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్,పండా నూకరాజు,కంకిపాటి గిరిబాబు, కొరుప్రోలు మహేష్, వేమల శ్రీను, రీమేల పోలు, కంకిపాటి కృష్ణమూర్తి, గడుతూరి ఈశ్వరరావు, శెట్టి రామారావు, మామిడి రాంబాబు, చంటమ్మా గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు కొండలరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అప్పటి పాలక పార్టీలు పై ప్రజలకు సరైన నమ్మకం విశ్వాసం లేకపోవడంతో, ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడాలన్న ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముర్ల భూపతి,ముర్ల బాలయ్య, ముర్ల లక్ష్మణరావు, రీమేల నారాయణరావు, అరడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## :జి.సి.సి. ద్వారా అటవీ ఉత్పత్తులు వేగవంతం



ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ..

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, మార్చి29 :**పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని జి.సి.సి కొనుగోలు కేంద్రాల ద్వారా అటవీ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లను వేగవంతం చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జీసీసీ ద్వారా కొనుగోళ్లు చేస్తున్న చింతపండు, కొండచీపుర్లు, పిక్క తీసిన చింతపండు, ముసిడిక పిక్కలు, అడవి తేనె, విప్ప పప్పు,మారేడుగడ్డలు,కరక్కాయలు, కుంకుడుకాయలు, ఎండు ఉసిరి మొదలగు అటవీ ఉత్పత్తులన్ని గతేడాది కంటే జీసీసీ ధరలు పెంచి గిరిజన రైతులకు అందిస్తుందని పీఓ తెలిపారు. దీన్ని గిరిజన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ ఏడాది సీజనుకు ముందే గిరిజన గ్రామాల్లో కరపత్రాలు,పత్రికలు,అవగాహన సదస్సుల ద్వారా జీసీసీ ద్వారా అందిస్తున్న ధరలు గురించి తెలియ జేసినట్లు చెప్పారు ఎప్పటికప్పుడు పెరిగిన ధరలు గిరిజనులకు తెలియ జేస్తున్నామని, ప్రభుత్వం ప్రకటించిన కిలో చింతపండు మద్దతు ధర రూ.32.40 పై. నుంచి రూ.36.00లుగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇంత వరకు పార్వతీపురం డివిజన్ పరిధిలో సుమారు రూ.1.75 కోట్ల అటవీ ఉత్పత్తులను కొనుగోళ్లు చేశామని, ఇంకా కొనుగోలు చేయవలసియున్నదని పీఓ తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గిరిజన అటవీ ఉత్పత్తులు కొనుగోళు

పార్వతీపురం జీసీసీ డివిజనల్ మేనేజరు వి.మహేంద్ర కుమార్

గతేడాది కంటే ఈ ఏడాది అన్ని రకాల అటవీ వ్యవసాయ ఉత్పత్తులను వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని సంప్రదించి ధరలు పెంచినట్లు జీసీసీ డివిజనల్ మేనేజర్ వి.మహేంద్ర కుమార్ తెలిపారు. చింత పండు ఈ ఏడాది రూ.32.40లు ఉండగా, దాన్ని ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం రూ.36.00లుగా నిర్ణయించి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 2,650 క్వింటాల పిక్క చింతపండును మరియు 207 క్వింటాలు పిక్క తీసిన చింతపండును కొనుగోళ్లు చేశామని ఆయన తెలిపారు ఇంకా గిరిజనుల వద్ద నున్న చింతపండు ఏప్రిల్ 15 వరకు కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. మైదాన ప్రాంత ప్రజలు గృహావసరాల నిమిత్తం మేలురకం చింతపండు అధిక ధరలు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారని, అందువలన గిరిజనులు పెద్ద చింత పండును వేరుచేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. తద్వారా కొంతమేర ఆదాయం పెరగనుందని ఆయన తెలిపారు.

## వేసవిలో ఆరోగ్యం పై అప్రమత్తం గా ఉండాలి..

● డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి29:** వేసవి దృష్ట్యా ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఆరోగ్య కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులు,108 సిబ్బందికి ఆయన పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల,గ్రామీణ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించి నివారణ చర్యలపై ముందస్తు కార్యాచరణ చేయాలన్నారు. వేసవిలో తలెత్తే అనారోగ్య సమస్యలు,ప్రమాద సంకేతాలు,డీహైడ్రేషన్,వడ దెబ్బ,హీట్ వేవ్స్ పై పారా మెడికల్ సిబ్బంది,క్షేత్ర స్థాయి సిబ్బందికి రీ ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చి అప్రమత్తం చేయాలని ఆదేశించారు.ప్రాథమిక,గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని,ఎప్పటికప్పుడు వాటి లభ్యత ను వైద్యాధికారులు పరిశీలించాలన్నారు.108 వాహనంలో కోల్డ్ ఐస్ ప్యాక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చూసుకోవాలని 108 కోఆర్డినేటర్ కు సూచించారు.ఆరోగ్య కేంద్రాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.బుధ,శని వారాల్లో నిర్వహించే టీకా కార్యక్రమాన్ని ఉదయం త్వరగా ప్రారంభించాలన్నారు.ఆసుపత్రుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ఇన్వర్టర్,బ్యాటరీ పనితీరు గమనించాలన్నారు.చిన్నారులు, గర్భిణిలు,వృద్ధులు,దీర్ఘకాలిక రోగుల పట్ల మరింత జాగ్రత్తలు అవసరమని వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి వేసవిలో ప్రబలే ఆరోగ్య సమస్యలు,ముందస్తు జాగ్రత్తలు,అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా,ప్రచార సాధనాలు,సామాజిక మాధ్యమాల ద్వారా వేసవి జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.అధిక ఉష్ణోగ్రతల్లో శ్రమతో కూడిన పనులు చేయరాదని,ఎప్పటికప్పుడు నీరు,మజ్జిగ,నిమ్మరసం, ఓఆర్ఎస్,గ్లూకోజు,కొబ్బరి నీళ్లు,నీట్ శాతం సమృద్ధిగా ఉన్న పండ్లు తీసుకోవాలని,మాంసాహారం,నూనె,తీపి పదార్థాలు,శీతల పానీయాలు తగ్గించాలని సూచించారు.

జిల్లా నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు వడదెబ్బ,డీహైడ్రేషన్ పై రీ ఓరియంటేషన్ కల్పించారు.అధిక ఉష్ణోగ్రతలు కారణంగా శరీరం వీరీతంగా నీటి శాతాన్ని కోల్పోవడం(డీహైడ్రేషన్)వల్ల వడదెబ్బకు గురవుతారన్నారు.తలనొప్పి,తలతిరగడం,తీవ్రమైన జ్వరం,మగత నిద్ర,ఫిట్స్,పాక్షిక/పూర్తి అపస్మారక స్థితి వడదెబ్బ లక్షణాలని వివరించారు.ఓఆర్ఎస్ ను ఒక లీటరు పరిశుభ్రమైన నీటిలో కలిపి కొద్దికొద్దిగా ఇవ్వాలన్నారు.అపస్మారక స్థితిలో ఉంటే నీరు,ద్రావణాలు త్రాగించకూడదని,దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెంటనే తరలించాలన్నారు.

## నూకాలమ్మ ను దర్శించుకున్న గంటా



**భీమిలి, పెన్ పవర్, మార్చి 29 :**భీమిలి నూకాలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే గం టా శ్రీనివాసరావు శనివారం దర్శించుకు న్నారు. అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనకు స్వాగతం పలికారు. పర్యవే ష్టం చుట్టి ఆలయంలోకి తీసుకు వెళ్లారు. అనం తరం ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పండి తులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా గం టా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసర మైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపా రు. ఆయన వెంట జెడ్పీటీసీ గాడు వెంకటప్ప డు, పార్టీ నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, తాట్రాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 85 వార్డులో తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు





**గాజువాక:పెన్ పవర్,మార్చి 29:**మహా విశాఖ నగరపాలక సంస్థ85 అవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వార్డులో మినీ జగదాంబ జంక్షన్లో శివాలయం దగ్గర హైవే లో దిబ్బపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు దశేంద్ర మాట్లాడుతూ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల కోసం 1982 సంవత్సరములో మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి చరిత్ర సృష్టించారని, అప్పటి నుండి కూడా కార్యకర్తలు అందరూ పార్టీ కోసమే అనునిత్యం పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలన్నీ ప్రజలలో తీసుకెళ్లాలని యువతరాన్ని రాజకీయాల్లో తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంతకోరు అప్పారావు, ఇల్లపు ప్రసాద్, డొక్కా రమేష్, శీరంశెట్టి బాబ్జి, కత్తి తిలక్ ,ఛంధు రమేష్, గీతా అన్నపూర్ణ, గంతకోరు సత్యవతి, ఈగల పోలినాయుడు,పొన్నగంటి వెంకటరమణ, తలారి వెంకటరమణ, ముచ్చురాజు, ఊరుకూటి రామనాయుడు, ఈగల నర్సింగరావు,గజ్జల నూకరాజు, గొడ్డు గురుమూర్తి, పూడి సత్యారావు, గుదే శంకర్రావు, ఈగల రమణ,ఎలమంచిలి రమణ, కరణం అప్పారావు, శీరంశెట్టి జగదీష్, జెర్రిపోతల సంజీవరావు, కోమటి కనకరాజు, పచారి రాము, పైడి రాజు, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## 74వ వార్డు దయాల్ నగర్ కోరిరోడ్డులో నూకాలమ్మ పండుగ ఉత్సవాలు అది ఘనంగాజరిగాయి





**గాజువాక:పెన్ పవర్, మార్చి 29 :**74వ వార్డు కోరిరోడ్డులో శ్రీ స్వర్ణనూకాంబిక ఆలయం ప్రాంగణంలో కొత్త అమావాస్య పండుగ సందర్భంగా శ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయంకమిటీ. మహిళాకమిటీ. ఆధ్వర్యంలో నూకాలమ్మ పండుగఉత్సవాలు ఘనంగాసాగాయి దీనికి ముఖ్యఅతిథిగా 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా స్వర్ణ నూకాంబిక అమ్మవారికి పాలభిషేకం. పసుపు కుంకుమ. పంచామృతం. అభిషేకాలు పూజా కార్యక్రమాలు జరిపించి వంశి రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల నుంచి ఈ కొత్త అమావాస్య పండుగ ఉత్సవాలు రోజు కో అమ్మవారికి పూజలు. అలంకరణ. జరిపించి. భారీ అన్న సమాఆరాధన జరిపించి. కల్చరల్ ప్రోగ్రామ్స్ రోజు కో కార్యక్రమం జరిపించి. భక్తులందరినీ ఉత్సాహపరచడం నాకు ఎంతో సంతోషంగా ఉంది ఆ అమ్మవారి దీవెనలు ఈకోరిరోడ్డు. మరియు గాజువాక నియోజకవర్గం ప్రజలందరిపైన ఉండి ప్రజలందరు.సుఖ సంతోషాలతో ఆయురా ఆరోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పల అప్పలస్వామి. శ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయకమిటీ. మహిళాకమిటీ. గ్రామ పెద్దలు. యువకులు. భక్తులు. పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్ళటానికి ప్రత్యేక చొరవను తీసుకుంటాం

సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ యొక్క విశిష్టతను గురించి వివరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని ఆవిష్కరించాలని, ఈ 43 ఏళ్ల చరిత్రలో తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి విశేష కృషి చేసిందని, ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తూ ప్రజా అభివృద్ధికి పాటుపడిందని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు అనుగుణంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలనను అందిస్తున్నారని ఆయన ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధి ప్రతి కుటుంబానికి ప్రతి గ్రామానికి రెండు కళ్ళు లాంటివని, పంచాయతీ పరిధిలో అర్హత ఉన్న ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి సంక్షేమంతో పాటు అభివృద్ధి దశలో ముందుకు తీసుకు వెళ్ళటానికి పంచాయతీ సర్పంచ్ గా బాధ్యత తీసుకుంటానని, అలాగే పార్టీ పెద్దలు కార్యకర్తలు కూడా చొరవ తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ లకే రామారావు, ఎస్వీఎస్ ప్రసాద్, పాడి శ్రీనివాస్, పీసా ఉపాధ్యక్షులు మొట్టడం రాంబాబు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో ఘనంగా నిర్వహించిన. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం.





**హుకుంపేట పెన్ పవర్ మార్చి29.** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుక. టీడీపీ మండల అధ్యక్షులు కొర్రా.తులసిరావు.ఆధ్వర్యలో. తెలుగుదేశం43వ. పార్టీ ఆవిర్భావం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ ప్రగతి - ప్రజాసంక్షేమం కోసం. కృషి చేయటం కోసం. తెలుగుదేశం పార్టీ. ఉద్భవించిన అన్నారు తెలుగుదేశం పార్టీ. పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ నందమూరి. తారకరామారావు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం. నేడు స్వర్ణాంధ్ర సాకారానికి కృషిచేస్తున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యాకర్తలకు మరియు ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు మండల ప్రధాన కార్యదర్శి సిరగం సూర్యకాంతం,బాకూరు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు,బి.బొడ్డపుట్టు సర్పంచ్ పాడి బాలన్న, ఎంపీటీసీ కొమ్మ రమ మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, టీడీపీ సీనియర్ నాయకులు బొడ్డ శ్యామ్,టీడీపీ అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, అండీభ సర్పంచ్ తమర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, మాజీ కో ఆపషన్ డైరెక్టర్ టమీకే నూకరాజు,తెలుగు యువత అధ్యక్షులు పాలసింగి కామేష్ టీడీపీ నాయకులు సుబ్బారావు, మజ్జి నాగేష్, పండు అప్పలస్వామి, మాలయ్య, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు

## వెదురుపల్లిలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం...

- తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి....
- టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు పారుపల్లి వెంకటరమణ..



**నాతవరం పెన్ పవర్ (మార్చి 29):** నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పారుపల్లి వెంకటరమణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పారుపల్లి వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. నాడు టిడిపి చేసిన అభివృద్ధే ఇప్పుడు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడానికి కారణం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరితో పార్టీనీ ముందుకు నడిపిస్తామని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పారుపల్లి సన్యాసిదేవుడు,పారుపల్లి చినబాబు,బూత్ కమిటీ మెంబర్ బొడ్డు శివ,ప్రొఫెషనల్ రింగ్ అధ్యక్షులు పోలుపర్తి రాజు,శలపాక శివ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉపాధి కల్పన అవగాహన సదస్సు





- పి ఎం ఈ జి పి నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం.

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 29:-** ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఉన్నతికి మార్గాలను సుగమం చేసుకోవాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆ పథకం నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం చింతపల్లి మండలం రాజుపాకల గ్రామ సమీపంలో లంబసింగి ట్రైబల్ ఫార్మర్స్ ఆర్గానిక్ ప్రొడ్యూసర్ కంపెనీ కార్యాలయ భవన్ లో రాజేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములపూడి గ్రామానికి చెందిన స్వరాజ్య సంఘ్ ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ రమణ తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన సమావేశానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగుల ఉపాధి కల్పనకు భారత ప్రభుత్వం పీఎంఆర్ వై మరియు ఆర్ఇజిపి పథకాలను విలీనం చేయడం ద్వారా 2008ు 09 సంవత్సరంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పి ఎం ఈ జి పి) పేరిట నూతన క్రెడిట్ లింక్ బ్యాంక్ ఎండెడ్ రాయితీ పథకాన్ని (ఎమ్ ఎస్ ఎం ఈ) మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన నోడల్ ఏజెన్సీ ద్వారా దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు జాతీయ స్థాయిలో నోడల్ ఏజెన్సీగా ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కె వి ఐ పి) వ్యవహరిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా తయారీ రంగానికి 50 లక్షలు సేవా రంగానికి 20 లక్షల రూపాయలు రాయితీ రుణం అందించడం జరుగుతుందన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ దీనికి అర్హులన్నారు. సొసైటీ చట్టం 1860 క్రింద నమోదైన సంస్థలు కో ఆపరేటివ్ సొసైటీలు, చారిటబుల్ ట్రస్టులు, పీఎంఈజీపి కింద ఒక కుటుంబానికి ఒక వ్యక్తికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. మన్య ప్రాంతంలో యూనిట్లు తక్కువగా ఉండడం వలన వాటిని పెంచుకునే ప్రక్రియలో భాగంగా మన్య ప్రాంత యువతి యువకులకు రాయితీతో కూడిన రుణాలు ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేందుకు అవకాశాలు కల్పించాలి అనే లక్ష్యంతో నేడు రాజు పాకల గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రావడం జరిగింది అన్నారు. తయారీ రంగంలో 10 లక్షల పైబడిన ప్రాజెక్టులకు సేవా రంగంలో ఐదు లక్షల రూపాయలపై పడిన ప్రాజెక్టులకు కనీసం 8వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ఈ పథకంలో రుణాలు పొందాలనుకునేవారు ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు (%ష్ట్రజూం://ఞఞఞ.ఎజఱఎశీఅశ్రీఱఅవ.స్త్రశీఙ.ఱఅ/జూఎవస్త్రజూవ జూశీత్సీఞశ్రీ% ) చేసుకోవాలన్నారు. భౌతికంగా ఎటువంటి దరఖాస్తులు స్వీకరించ బడవన్నారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తు స్థితిని ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు ను సమర్పించిన తరువాత అందుకున్న యూజర్ ఐడి మరియు పాస్వర్డ్ ద్వారా ధ్రువీకరించవచ్చన్నారు. ఆన్లైన్ ద్వారా రాయితీ రుణానికి దరఖాస్తు చేసుకునే వారు ఇటీవలి తీయించుకున్న పాస్పోర్టు సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ, ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ తదితరులకు కుల ధ్రువీకరణ పత్రం, గ్రామీణ ప్రాంతాలలో గ్రామ జనాభా ధ్రువ పత్రం అవసరం అన్నారు. దరఖాస్తులు స్వీకరించిన తర్వాత రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పథకాన్ని అమలు చేసే ఏజెన్సీలు దరఖాస్తులను ప్రాథమికంగా పరిశీలిస్తాయన్నారు. దరఖాస్తులో పేర్కొన్న వ్యక్తిగత మరియు వాస్తవ వివరాలను పరిశీలిస్తాయన్నారు. సవివరమైన ప్రాజెక్టు నివేదికతో పాటు పరిశీలించిన దరఖాస్తులను రుణం తీసుకోవడానికి నేరుగా బ్యాంకులకు ఫార్వార్డ్ చేయబడతాయన్నారు. బ్యాంకులు క్రెడిట్ స్కోరింగ్ ప్రమాణాలకు లోబడి నిర్ణయం తీసుకుంటాయని తద్వారా భారత ప్రభుత్వం నిషేధించిన వస్తువులు, కార్యకలాపాలను కె వి ఐ సి ప్రస్తుత నిబంధనల ప్రకారం పీఎంఈజీపి క్రింద వాటిని నిషేధించినట్లు పరిగణించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఐ.బి.జె.ఐ సురేష్, లంబసింగి ఆర్గానిక్ ప్రోడక్ట్ అధ్యక్షుడు ఉల్లి నూకరాజు, పెదబరడ మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, ఎస్ వీరేంద్ర కుమార్, శ్రీనివాసరావు (గాజుల శ్రీను), రాహుల్, రాజా, సరోజ (రూతు), ఇందిర, సామాజి, చిన్నారి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




# గ్రామ వాలంటరీ వ్యవస్థ లేక అవస్థలు

**20 కిలోమీటర్లు ప్రయాణించి ఈకేవైసీ కోసం ఆరాటం.**

**రంగబయలు పంచాయతీ రేషన్ లబ్ధిదారుల దారుణ పరిస్థితి.**

**గ్రామ వాలంటరీ యూనియన్ మండల అధ్యక్షుడు గొల్లోరి దేవా.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 29.** మండలంలో గల మారుమూల రంగబాయలు పంచాయితీ రేషన్ లబ్ధిదారులు ఈ కేవైసీ కోసం సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణించి వనగుమ్మ పంచాయతీ కేంద్రంలో వచ్చి తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, వాలంటరీ వ్యవస్థ ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని గ్రామ వాలంటీర్ల యూనియన్ మండల అధ్యక్షుడు గొల్లోరి దేవా అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హాయంలో వాలంటరీ వ్యవస్థను ప్రక్కన పెట్టడంతో ప్రజలు ప్రభుత్వ పథకాలు పొందటంలో తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈకేవైసీ, వివిధ సర్టిఫికెట్ ల కొరకు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రంగబయలు పంచాయతీ మట్టిగూడ, కోసం పుట్టు, జోడిగుమ్మ తదితర గ్రామాల నుండి వచ్చిన ప్రజలు వాలంటరీ వ్యవస్థ ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని, 20 కిలోమీటర్లు ప్రయాణించి వచ్చిన తమ పనులు జరగలేదని రేషన్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాలంటరీ వ్యవస్థ కొనసాగించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పదివేల రూపాయల వేతనాలతో గ్రామ, వార్డు వాలంటీర్లను కొనసాగిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## సీనియర్ టిడిపి నాయకుడు శేషకుమార్ మృతి



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చ్ 29) :**సీనియర్ టిడిపి నాయకుడు, మాకవరపాలెం మండలం మాజీ జడ్పిటిసి రుత్తల శేష కుమార్ అనారోగ్యంతో మరణించారు. గతకొద్ది కాలంగా కాలేయ వ్యాధితో బాధపడుతున్న శేష కుమార్ శుక్రవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. మండలంలోని ప్రజలందరికీ తలలో నాలికలా ఉండే శేష కుమార్ అకాలంగా మృతి చెందడంతో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శేష కుమార్ మరణించారన్న వార్త విన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి శేష కుమార్ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్న శేష కుమార్ మాకవరపాలెం సర్పంచిగా, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా, మండల పార్టీ అధ్యక్షుడుగా అనేక పదవులను అలంకరించారు. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ కమిటీలకు చైర్మన్ లను పార్టీ అదిష్టానం ప్రకటించింది. అయ్యన్నపాత్రుడు సిఫార్సు మేరకు నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్గా శేష కుమార్ పేరును శుక్రవారం ప్రకటించారు. ఆ మరుసటి రోజే శేష కుమార్ మృతి చెందడం పార్టీ నాయకులను కలిచివేసింది. అదే విధంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే పార్టీ సీనియర్ నాయకుడు మృతి చెందడాన్ని కార్యకర్తలు, నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన, నిబద్ధత కలిగిన నాయకుడును కోల్పోయామని అయ్యన్నపాత్రుడు విచారం వ్యక్తం చేశారు. శేష కుమార్ ను చివరిసారిగా చూసేందుకు మండల ప్రజలు బారులు తీరారు.


# ప్రకటన

## కేంద్రకారాగారం, విశాఖపట్నం.

ఇందు మూలంగా యావన్మంది వేలం పాటదారులకు తెలియజేయనది ఏమనగా, క్రింది తెలుపబడిన అన్ సర్వీస్ బుల్ సివిల్ స్టోర్ ఆర్టికల్స్ శ్రీ యుత పర్యవేక్షణాధికారి కేంద్రకారాగారం, విశాఖపట్నం వారి సమక్షం లో తేది: 08.04.2025 బుధవారము ఉదయము 11.00 గంటలకు వేలం జరుపబడును.

| Sl. No. | Description of the Articles | No of Items |
|---|---|---|
| 1 | SS Tea Jars (4.5 Ltrs) Capacity | 03 Nos |
| 2. | SS Tea Jars (15 Ltrs) Capacity | 07 Nos |
| 3. | SS Buckets ( 5 Ltrs) Capacity | 03 Nos |
| 4. | SS Buckets ( 10 Ltrs) Capacity | 06 Nos |
| 5. | Fly Tappers | 02 Nos |
| 6. | Dust Bin | 25 Nos |
| 7. | Godrej Lock 7 levers | 39 Nos |
| 8. | Metal Detector | 02 Nos |
| 9. | Video Conference System | 01 Nos |

వేలం పాటలో పాల్గొనిన వారు రూపాయలు 1700/- ధరావత్తులను చెల్లించవలెను. సదరు వేలం పాటలో నెగ్గని పాటదారులకు ధరావత్తు సొమ్ము వెంటనే వాపసు ఇవ్వబడును. పాటలో నెగ్గిన పాటదారుడు 18 శాతం G.S.T. పన్నుతో సహా ఒక దఫాగా డబ్బును చెల్లించి అన్ సర్వీస్ బుల్ సివిల్ స్టోర్ ఆర్టికల్స్ తీసుకొని వెళ్ళవలెను. అలా చెయ్యని యెడల ధరావత్తు సొమ్ము ప్రభుత్వ ఖజానాకు జమ చెయ్యబడును.

ఈ వేలం పాటను ఆమోదించుటకు గాను నిరాకరించుటకు గాను శ్రీ యుత పర్యవేక్షణాధికారి, కేంద్రకారాగారం, విశాఖపట్నం వారికి అధికారము కలదు. మరన్ని వివరములు కొరకు ఈ క్రింది నెంబరు ను సంప్రదించగలరు.

ఫోన్ నెం: 0891-2870601
8985623755

(ఎం. మహేశ్ బాబు)
పర్యవేక్షనాధికారి (FAC)
కేంద్రకారాగారం విశాఖపట్నం

# మర్రిపాలెం లో ఘనంగా టిడిపి 43 వ ఆర్భవ దినోత్సవం వేడుకలు.....

● జెండాను ఆవిష్కరించిన కరక సత్యనారాయణ,నందిపల్లి వెంకటరమణ......



**నాతవరం పెన్ పవర్ (మార్చి 29):** మండలంలో గల మర్రిపాలెం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ అరక సత్యనారాయణ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరక సత్యనారాయణ మాట్లాడుతూ 1982వ సంవత్సరం మార్చి 29న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బీజం వేసిన గొప్ప పార్టీ అని, అన్న ఎన్టీఆర్ పెట్టిన పార్టీ ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నిలబెడితే, నారా చంద్రబాబు నాయుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి గుర్తింపు తెచ్చారని ఆయన అన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో గల ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని, ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అవతరించిన జెండా - తెలుగుదేశం పార్టీ

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎం.పీ.భరత్






**విశాఖ దక్షిణం పెన్ పవర్, మార్చి 29 :**
తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవా న్ని పురస్కరించుకుని విశాఖపట్నం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెం ట్ సభ్యులు భరత్ పాల్గొని పార్టీకి అమూల్య మైన సేవలు అందించిన నాయకులు, కార్యకర్త లకు ఘన సన్మానం చేశారు.ఎం.పీ.భరత్ మా ట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం, వా రి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచే స్తూ, దేశ రాజకీయ చరిత్రలో ఓ ప్రత్యేక అధ్యాయం గా నిలిచింది. 43 ఏళ్లుగా ప్రజా సంక్షేమమే ల క్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ పార్టీ విజ య పరంపరకు మూలస్తంభాలు కార్యకర్తలే. వా రి అంకితభావాన్ని ఎప్పుడూ గౌరవిస్తూ,అన్ని విధా లుగా అండగా ఉంటాము" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగ పూ డి రామకృష్ణ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురైన జయమ్మకు ఆర్థిక సహాయం.

**గుమ్మలక్ష్మీపురం 29, మర్చి పెన్ పవర్ :** మండల కేంద్రంలోని ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన ముగడ. జయమ్మకు గుమ్మలక్ష్మీపురం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఆర్థిక సహాయం శనివారం నాడు అందించారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం గ్రామ దేవత గ్రూప్ సహాయం కోరడంతో గ్రూప్ సభ్యులు స్పందించి,హెల్పింగ్

హాండ్స్ గ్రూప్ నుంచి ఇచ్చిన విరాళాలలు 22800 /- అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. గ్రామ సర్పంచ్:- బొత్తాడ. గౌరీ శంకర్రావు, ఉపసర్పంచ్ :- కిషోర్, వైశ్య సంఘం అధ్యక్షులు:- హరి మాస్టర్, అధ్యక్షులు :-మన్మధ,జనసేన అధికారి అనిల్, కొత్తకోట. విష్ణు, శ్రీధర్,జగదీష్,హెల్పింగ్ హాండ్ సభ్యులు వినోద్,రాజు, గ్రామ పెద్దలు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భీమిలి ప్రజల సౌభాగ్యం శ్రీ నూకాలమ్మ తల్లి

● విశాఖ ఎం.పి.భరత్

**భీమిలి,పెన్ పవర్, మార్చి 29** :భీమిలి ప్రజలు సౌమ్యులు, ఆలోచనపరులు, దైవభక్తి సంపున్నులని విశాఖపట్నం పార్లమెంట్ మెంబెర్ మతుకుమిల్లి భరత్ అన్నారు భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్స వాలు సందర్భంగా శనివారం సాయంత్రం టిడి పి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో దేవాల యంను సందర్శించి అమ్మవారిని దర్శనం చేసు కున్నారు. దేవాదాయ శాఖ అధికారులు స్వాగ తం పలుకగా ఆలయ పూజారులు ప్రత్యేక పూ జలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాధములు అందిం చారు. అనంతరం మీడియాతో ఎం.పి.భరత్ మాట్లాడుతూ ముందుగా భీమిలి ప్రజలు మరి యు విశాఖ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని చెప్పారు. శ్రీ నూకాలమ్మ తల్లి దివ్యాశీస్సు లు ప్రతీ ఒక్కరికీ కలగాలని, అందరూ భాగుండా లని కోరారు.భీమిలి ఉత్సవాలు ఎంతో ఘనం గా నిర్వహిస్తున్నారని కానీ ఎన్నడూ ఎటువంటి చిన్న సంఘటన కూడా జరగకుండా నిర్వహిం చడం చాలా గొప్ప విషయమని అన్నారు. దీని కి కారణం భీమిలి ప్రజల ఐక్యతకు నిదర్శనమ ని అన్నారు.అన్ని కులాల వారు సాంప్రదా యంగా బద్ధంగా చర్చించుకొని ఒక కమిటీ వేసి గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అధికారుల ఆలోచనతో నిర్వహి స్తారని అన్నారు. అందుకే భీమిలి ఉత్సవాలు ఎటువంటి చిన్న సంఘటనకు దారితీయవని అన్నారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలో భీమిలి కూడా ఉండటం నా పూర్వజన్మ సుకృత మని అన్నారు. అందరికీ శ్రీ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుతు న్నానని భరత్



అన్నారు.అమ్మవారిని దర్శించు కున్న వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణుబాబు, సెక్రటరీ ఎచ్చెర్ల హరి, కోశాదికారి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, పాసి వినోద్ కుమార్, సన్యాసిరావుతో పాటు తెలుగుదేశం పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ వాలంటరీఅనారోగ్యంతో మృతి

అంత్యక్రియలలో పాల్గొన్న పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు





**చింతపల్లిపెన్ పవర్ మార్చి 29:-** చింతపల్లి పంచాయతీ అంతర్ల గ్రామం చెందిన కవడం సోమలింగం మాజీ వాలంటరీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వాలంటరీగా పనిచేసే విధులు నిర్వహించి అనారోగ్యం కారణంగా నిన్న మరణించడం జరిగింది పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాల్గొని నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, దురియా హేమంత్, వైసీపీ సీనియర్ నాయకులు మోరి రవి, నాయకులు పాల్గొన్నారు

# హంటబొంగులో మంచినీటి సౌకర్యం కల్పన

● 15 ఆర్థిక సంఘం నిధులు 2.50 లక్షలు కేటాయింపు.
● బరడ పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపిటిసి కోడా నబ్బో

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 29.**
మండలంలో గల బరడ పంచాయతీ హంటబొంగు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు 2.50 లక్షలతో పైపులైన్ల ద్వారా త్రాగునీరు సౌకర్యం సర్పంచ్ సీసా పార్వతి, ఎంపీటీసీ కోడా నబ్బో చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. హంటబొంగు గ్రామంలో పైపులైన్లు, బోరు, ప్లాట్ ఫారం శిధిలావస్థలో చేరడంతో గ్రామంలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడేవారని వారు అన్నారు. శిథిలావస్థలో చేరిన పైపులైన్లు, ప్లాట్ ఫారం మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేయడంతో ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్ళి పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు పనులు చేపట్టి నీటి వనరును వినియోగంలోకి తీసుకు రావటం జరిగిందన్నారు. గ్రామ



మహిళలందరూ ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పైపులైన్లు, టేపులు ఇష్టానుసారంగా వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనుర్జాయ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయ సూర్య, వీఆర్పీలు నీలకంఠం, విక్రమ్, వార్డు మెంబర్ కోడా రొయల, గ్రామస్తులు నొందో, లోక్నాథ్, శ్రీనాథ్, బుద్దు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి క్యాడర్తో నూకాంబిక అమ్మవార్లను దర్శించుకున్న దొడ్డి కిరణ్



**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 29 :** విశాఖ జిల్లా వైఎస్సీపీ యూత్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో అమావాస్య పర్వదినము సందర్భంగా మన ఉత్తరాంధ్ర ఇలవేల్పులైన శ్రీ నూకాంబిక అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవారు పండుగ మహోత్సవ సందర్భంగా జిల్లాలో పలు నూకాంబిక గుడ్లను సందర్శించారు. నియోజకవర్గ ఇన్చార్జిలు మరియు యూత్ సభ్యులు యొక్క పిలుపు మేరకు 57వ వార్డ్, ఓల్డ్ ఐటిఐ జంక్షన్ నూకాలమ్మ టెంపుల్ మరియు కొత్తపాలెం అప్పలనరసయ్యకాలనీ ఆలయ కమిటీ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళలా మన ఉత్తరాంధ్ర ప్రజలు అందరిపై ఉండాలని, అందరి కుటుంబంలో మనో ధైర్యాన్ని నింపుతూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరబాబు, సురేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదానికి గురైన జయమ్మకు ఆర్థిక సహాయం.

**గుమ్మలక్ష్మీపురం 29, మర్చి పెన్ పవర్ :** మండల కేంద్రంలోని ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన ముగడ. జయమ్మకు గుమ్మలక్ష్మీపురం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఆర్థిక సహాయం శనివారం నాడు అందించారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం గ్రామ దేవత గ్రూప్ సహాయం కోరడంతో గ్రూప్ సభ్యులు స్పందించి,హెల్పింగ్

హాండ్స్ గ్రూప్ నుంచి ఇచ్చిన విరాళాలలు 22800 /- అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. గ్రామ సర్పంచ్:- బొత్తాడ. గౌరీ శంకర్రావు, ఉపసర్పంచ్ :- కిషోర్, వైశ్య సంఘం అధ్యక్షులు:- హరి మాస్టర్, అధ్యక్షులు :-మన్మధ,జనసేన అధికారి అనిల్, కొత్తకోట. విష్ణు, శ్రీధర్,జగదీష్,హెల్పింగ్ హాండ్ సభ్యులు వినోద్,రాజు, గ్రామ పెద్దలు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 1 న ఆర్.సి.యం స్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక

● సుమారు 2 వేల మంది హాజరయ్యే అవకాశం






**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 29 ) :**పెదబొడ్డేపల్లిలోని ఆర్.సి.ఎం స్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆర్.సి.యం స్కూల్ పూర్వ విద్యార్థుల కమిటీ నడుం బిగించింది. ఏప్రిల్ 1 జరగనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలిపేందుకు ఆర్ సి యం స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు పుల్లేటి ప్రకాషరావు మాట్లాడుతూ తామంతా 70 దశాబ్దాల చరిత్ర కలిగిన ఆర్ సి ఎం స్కూల్ విద్యార్థులమని చెప్పుకునేందుకు గర్వపడుతున్నామని అన్నారు. 1969 నుండి 1994 వరకు 27 బ్యాచ్లకు సంబంధించిన సుమారు 2000 మంది హాజరవుతారని తెలిపారు. ఒకటో తారీఖున పెదబొడ్డేపల్లి జంక్షన్ నుండి ఆర్.సి.యం స్కూల్ వరకు ర్యాలీగా వస్తామన్నారు. స్కూల్ ఆవరణలో ఉన్న ఆడిటోరియంలో స్వర్గీయ ఫాదర్ ఎన్నె మరియు ఫాదర్ జోజిబాబులకు నివాళులు అర్పించిన అనంతరం కార్యక్రమాలు మొదలవుతాయని తెలిపారు. ఈ స్కూల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. ఈ స్కూల్లో క్రమశిక్షణతో కూడిన, విలువలతో కూడిన విద్యను అభ్యసించామన్నారు. కొన్ని వేల మందిని వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచే విధంగా శిక్షణను ఇచ్చిన ఈ పాఠశాల, నేడు మూతపడడం తమను కలచి వేస్తుందన్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒక కమిటీగా ఏర్పడి, తిరిగి ఈ స్కూల్ ప్రారంభమయ్యేలా కృషి చేస్తామన్నారు.

# అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 29 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం తప్పనిసరని అధికారులకు సూచించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసులు, సీడీ ఫైళ్లను సమీక్షించి, వాటి పురోగతిని విశ్లేషించారు. అదేవిదంగా 2020 కన్నా ముందు ఉన్న పాత కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా బొజ్జన్న కొండ రూట్లో వాహనాలు క్రమబద్ధీకరణకు, వాహనాల నియంత్రణకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. మైన్స్, విజిలెన్స్ అధికారులతో తరచూ క్వారీలను, క్రషర్లను తనిఖీ చేసి, చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్లోని సీసీ టీవీ కెమెరాలు పర్యవేక్షించి పూర్తిగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించి, తమ స్వంత ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చుకునేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. అనుమతిలేని బహిరంగ మద్యం సేవనాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయడంతో పాటు, వారి ప్రవర్తనపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి, పగలు గస్తీలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం, పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళా సంరక్షణ కార్యదర్శులు స్థానిక పోలీసులతో కలిసి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ క్రైమ్స్, మహిళా హక్కులు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, రోడ్డు భద్రత నియమాలు వంటి అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్, ఇతర పోలీసు సిబ్బంది హాజరయ్యారు.

## శ్రీ నూకాంభిక అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ ముమ్మన



**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 29 :** కొత్త అమావాస్య, శ్రీ నూకాంభిక అమ్మవారి పండగ పురస్కరించుకొని జీవీఎంసీ 95వ వార్డు, వరలక్ష్మినగర్లో కొలువైయున్న శ్రీ నూకాంభిక అమ్మవారి, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బిజెపి నేత, స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, నాయకులు గంట్ల నర్సింహా మూర్తి, అప్పికొండ రాంబాబు, కొప్పల రామ ప్రభాకరరావు, కంచిబోయిన వెంకట సంతోష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

రంజాన్ సందర్భంగా పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం రద్దు



**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 29 :** జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లి జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరం ఉగాది మరియు పవిత్ర రంజాన్ పండుగలు అన్ని కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సౌభాగ్యంతో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఇక రంజాన్ పవిత్రమైన పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతృప్తి, సంతోషాలతో జరుపుకోవాలని, ఈ పర్వదినం శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. రంజాన్ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31న శెలవుగా
ప్రకటించినందున జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 29 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుకు ఘన స్వాగతం



**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 29 :** విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజుని విశాఖ విమానాశ్రయంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, బాల రాజేశ్వరరావు, శివాజీ, వికాస్ మరియు తదితరులు కలిసి ఘన స్వాగతం పలికారు.

## తిరువీధికి వేంచేసిన శ్రీ గోవిందరాజస్వామి తన ఉభయ దేవేరులు





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 29 :** నమో నారసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం, శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం నందు అమావాస్య సందర్భంగా ఆలయ ఉత్సవర్లు శ్రీ గోవిందరాజస్వామి తన ఉభయ దేవేరులతో కలిసి గ్రామ తిరువీధికి వేంచేశారు. శ్రీ మాన్ స్థానాచార్యులు ప్రధాన అర్చకులు సమక్షంలో ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. తిరువీధిలో భాగంగా స్థానాచార్యులు మరియు నాలాయిర దివ్య ప్రబంధం అధ్యాపకులు దివ్య ప్రబంధాన్ని మధురంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం



టిడిపి పార్టీ ఆవిర్భావదినోత్సవం పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనమని, ప్రగతి – ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీయని, పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోపాలపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కంచరపాలెం, రామ్మూర్తి పంతులుపేట వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని నినదించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని, అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశమని, నేడు స్వర్ణాంధ్ర సాకారానికి కృషి చేస్తుందని అన్నారు. టిడిపి ఆవిర్భావం సందర్భంగా పార్టీ క్యాడర్ అందరికీ ఎమ్మెల్యే శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న బెహరా భాస్కరరావు

**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 29 :** కొత్త అమావాస్య సందర్భంగా 93వ వార్డు, ప్రహ్లాదపురంలో మరియు 91వ వార్డు, గోపాలపట్నం మెయిన్ రోడ్డులో వెలసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారులను వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామినాయుడు, తెంటు రాము, గంగ వరహాలు, బుజ్జి, గొడ్డు నాగరాజు, బలిరెడ్డి శ్రీను, శివాజీ, సురేష్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు.



**గుమ్మలక్ష్మీపురం. మార్చి 29. పెన్ పవర్.** మండల పరిధిలో గల దుడ్డుఖలు గ్రామంలో. లోవ ముఠా పది పంచాయతీల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అలాగే బూతు ఇన్చార్జీలు మరియు క్లస్టర్ ఇన్చార్జీలు పాల్గొని. 43 వ. ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా క్లస్టర్ ఇంచార్జ్ కీలక దాసు:–మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు మొట్టమొదటిసారిగా 1982 మార్చి28 నాడు తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించారని ఆయన అన్నారు. అలాగే స్వర్గీయ నందమూరి తారక రామారావు పేద బలహీన బడుగు వర్గాలకు ఈ పార్టీ అండగా ఉంటుందని. ప్రజలే నా దేవుళ్ళు సమాజమే నా దేవాలయం అనే నినాదంతో నేటికీ 43 సంవత్సరములు పూర్తిచేసుకుని ప్రజల గుండెల్లోఈ పార్టీ.నాటుకు పోయిందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి లోవ ముఠా పది పంచాయతీల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు. తిమ్మక ధర్మరావు.పట్లసింగి సుందరావు.ఆర్ వెంకటరమణ. మాజీ సర్పంచ్. కద్రక కృష్ణరావు. మరియు బూతు ఇంచార్జిలు కార్యకర్తలు. అలాగే గ్రామస్తులు పాలుగొన్నరు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవం తెలుగుదేశం.

- టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర.
- ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అరకులోయ పెన్ పవర్ 29:**తెలుగు ప్రజల స్థితిగతులు మార్చడంలో కీలక భూమిక పోషించిన పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అరకులోని ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా అరకు పట్టణం నుంచి ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీ కేకు ను కట్ చేసి పసుపు జెండాను ఆవిష్కరించారు. సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. పార్టీ స్థాపించిన దగ్గర నుంచి 43 కేరళలో తెలుగు ప్రజలు జీవన స్థితిగతులు మార్చడంలో కీలక భూమిక పోషించిందన్నారు. కాంగ్రెస్ నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించిన పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు. ప్రజల్లో రాజకీయ సామాజిక చైతన్యం తీసుకొచ్చింది కూడా పసుపు జెండానేనని తెలుగువాడి సత్తాను ప్రపంచవ్యాప్తం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని దొన్ను దొర పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే చైతన్యం, ప్రజల వద్దకే పాలన, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలను తీసుకొచ్చిన తెలుగుదేశమేనని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా పేదలకు ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది తెలుగుదేశమేనని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది కూడా ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. రైతు బిడ్డలను కూడా ఐటీ ఉద్యోగులుగా మార్చి ప్రపంచ స్థాయికి పరిచయం చేసింది చంద్రబాబునాయుడు గారు, తెలుగుదేశమేనని సైబరాబాద్ హైటెక్ సిటీ వంటివి నిర్మించి అనేకమందికి ఉపాధి కల్పించింది తెలుగుదేశం అని అన్నారు. మహిళల్లో ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకుగాను డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడం, నేడు కార్యకర్తలకు అండగా నిలవడం వంటివన్నీ తెలుగుదేశం తీసుకొచ్చిన విధానాలేనని అన్నారు. అందుకే తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న బెహరా భాస్కరరావు





**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 29** : కొత్త అమావాస్య సందర్భంగా 93వ వార్డు, ప్రహ్లాదపురంలో మరియు 91వ వార్డు, గోపాలపట్నం మెయిన్ రోడ్డులో వెలసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారులను వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామినాయుడు, తెంటు రాము, గంగ వరహాలు, బుజ్జి, గొడ్డు నాగరాజు, బలిరెడ్డి శ్రీను, శివాజీ, సురేష్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం నందవరపు సోములు





**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 29** : గత 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీని స్థాపించి, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తెలుగు ప్రజల చరిత్రను సుసంపన్నం చేసిన మహానీయుడు ఎన్టీఆర్, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే వినూతన రాజకీయ సిద్ధాంతాన్ని ఆవిష్కరించి, పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి, పేదల దశను మార్చిన అరుదైన పాలకుడు ఆనాటి ఎన్టీఆర్ పథకాలు నేడు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తున్నాయని విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. జీవీఎంసీ 92వ వార్డు నందమూరినగర్ గ్రామంలో అండి బోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంనకు ప్రత్యేక ఆహ్వానితులగా నందవరపు సోములు విచ్చేసి, ప్రసంగించారు. అంతకుముందు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ టి. ఎన్. టి. యు. సి. కార్యదర్శి కంపర కనకరాజు ,స్థానిక నాయకులు కొయ్యన శంకర్, డొంకాడ సతీష్ కుమార్ ,ఎల్లేటి శ్రీనివాసరావు, దిమిలి వెంకట్రావు మొదలగువారు ప్రసంగించారు. కంపర నర్సింగరావు, కంచిపాటి వెంకటరమణ, గొల్లవిల్లి తాతారావు ,అండి బోయిన శ్రావణి ,కొయ్యాన రాములమ్మ మొదలగు నాయకులతోపాటు అనేకమంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోటి సభ్యత్వాల క్రెడిట్ లోకేష్ దే



### తెలుగువారి గుండె చప్పుడు తెలుగుదేశం

### పార్లమెంటులో ప్రతిపక్ష పాత్ర పోషించిన ప్రాంతీ య పార్టీగా చరిత్ర

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**బిమిలి, పెన్ పవర్ మార్చి 29** :పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన తెలుగుదేశం పార్టీ తెలుగు వారి గుండె చప్పుడు గా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రాంనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్థాపించిన 9 నెలల్లోనే వందేళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించిన తెలుగుదేశానికి కార్యకర్తలే వెన్నెముకగా పేర్కొన్నారు. శుభ సూచకంగా భావించే



పసుపును పార్టీ రంగుగా మార్చి, కార్మిక, కర్షక, పేద ప్రజలను ప్రతిబింబిస్తూ పార్టీ జెండాలో చక్రం, నాగలి, గుడిసె బొమ్మలను ఎన్టీఆర్ స్వయంగా తయారు చేసుకున్నారని వివరించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, 2 రూపాయలకు కిలో బియ్యం, పక్కా ఇళ్లు వంటి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి పార్టీని ప్రజలకు చేరువ చేశారని ఎన్టీఆర్ ను గుర్తు చేసుకున్నారు. 1984 లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మరణించిన తర్వాత జరిగిన ఎన్నికల్లో 30 సీట్లతో పార్లమెంటులో ప్రతిపక్ష పాత్ర పోషించిన ప్రాంతీయ పార్టీగా చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ రాజకీ యాల్లోనూ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించడం ద్వారా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తెలుగుదేశాన్ని మరింత బలోపేతం చేస్తున్నార న్నారు. సంక్షేమ నిధితో కార్యకర్తల్లో ఆత్మస్థై ర్యాన్ని నింపిన మంత్రి లోకేష్ చొరవతో కోటికి పైగా సభ్యత్వాల రికార్డు సాధ్యపడిందని చెప్పారు. లక్షకు పైగా సభ్య త్వాలతో భీమిలి ఉత్తరాంధ్రలో మొదటి స్థానంలో నిలిచింద న్నారు. అంతకుముందు ఎంపీ ఎం.భరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబులతో కలిసి కార్యాలయం ఆవరణలో జెండా ఎగుర వేశారు. అనంతరం కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ కార్యకర్తలు, నాయకులకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానం చేశారు. పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొలరమర శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త అమావాస్య నూకాలమ్మ అమ్మ వారి పండుగ మహోత్సవం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 29.** :జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి కాలనీ లో గల కణితి గౌరీ సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొత్త అమావాస్య నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి కణితి గ్రామ దేవతల కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహిస్తారు కానీ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్త అమావాస్య నూకాలమ్మ పండుగను రాష్ట్ర పండుగ ప్రకటించడంతో గ్రామంలో ఉన్న నూకాలమ్మ అమ్మవారికి కుంకుమ పూజలు మరియు సాయంత్రం పండగ ఘటాలతో కలశాలతో ఊరేగింపు జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కణితి గ్రామ దేవత కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, అధ్యక్షులు సూరిశెట్టి పెంటారావు, కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ఉపాధ్యక్షులు ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, అతికిన శెట్టి రవి,మల్ల రాము, పులి శీను, కెల్ల అప్పలరాజు దొడ్డి సత్యనారాయణ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎపబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టంరద్దు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మార్చి 29 :** రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంమార్చి 31న శెలవుగా ప్రకటిం చినందున జిల్లా పోలీసు కార్యాలయంలో ని ర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున, ప్రజ లు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చే సేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు మార్చి 31న ప్రజల్వెరూ రావద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## తెల్లరేషన్ కార్డుదారుల కె వై సి గడువు ఏప్రిల్ 30

వంగర తాసిల్దార్ డి.ధర్మరాజు



**పెన్ పవర్,వంగర మార్చి 29:**రేషన్ కార్డులో ఈ కేవైసీ నమోదు కాని వారు ఏప్రిల్ 30లోగా నమోదు చేసుకోవాలి-వంగర తాసిల్దార్ డి. ధర్మరాజు వెల్లడి.. వంగర. మార్చి 29. రేషన్ కార్డులో పేర్లు ఉండి ఈ కేవైసీ నమోదు కాని వారు ఏప్రిల్ 30 లోగా నమోదు చేసుకోవాలని వంగర తహసిల్దార్ డీ. ధర్మరాజు తెలిపారు. ఎవరైతే రేషన్ కార్డులో పేర్లు ఉండి ఈ కేవైసీ నమోదు కాలేదు వారు సచివాలయం కానీ, సమీపంలోని డీలర్ వద్దకు వెళ్లి ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఈ గడువు మార్చి 31 నుంచి ఏప్రిల్ 30 వరకు పొడిగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు మండలంలో సుమారు 3 వేల మంది ఈ కేవైసీ నమోదు కానట్లు వివరాలు ఉన్నాయని, వారందరూ కూడా తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని తహసిల్దార్ డీ. ధర్మరాజు సూచించారు.

## ఉపాదామి కూలీలు బకాయిలు తక్షణం చెల్లించండి .

సిఐటియు డిమాండ్.



**అరకులోయ పెన్ పవర్ 29** :మాత్మ గాంధీ గ్రామీణ ఉపాదామి పథకం పనిచేస్తున్న కూలీలకు గత ఐదు వారాలుగ డబ్బులు చెల్లించలేదని తక్షణం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు ఈ మేరకు శనివారం అరకు వ్యాలీ పెదలబుడు పంచాయితీ నువ్వు గూడ గ్రామంలో కూలీలతో కలిసి పని చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాదామే బడ్జెట్లో నిధులు తగ్గించిందని తెలిపారు. గతంలో కూలీలకు పనిముట్లు ఇచ్చేవారని అదేవిధంగా టెంట్లు, మంచినీళ్లు వంటి సౌకర్యం కల్పించే వారిని తెలిపారు ఇప్పుడు పూర్తిగా అటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని దీని దృష్టిలో పెట్టుకొని ఉపాదామి పథకంలో 200 రోజులు కల్పిస్తూ రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కూలీలతో కలిసి సమస్యలు పరిష్కారం కి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్, మధు తదితరులు పాల్గొన్నారు

# ముంచంగిపుట్టులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 29.**ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నాలుగు రోడ్ల జక్షన్ వద్ద మండల అధ్యక్షులు కిల్లో బలరాం ఆధ్వరంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ స్థాపించిన మహానీయుడు నందమూరి తారక రామారావు ఆశయాలు కొనసాగిద్దమని పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలో టీడిపి పార్టీ పెట్టి అనతికాలంలోనే ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలిచి ముఖ్యమంత్రి పదవి చేపట్టారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో సంక్షేమ పథకాలు అందించిన రథసారథి ఎన్టీరామారావుని కొనియాడారు. ఎన్టీఆర్ చేసిన సేవలు ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గుర్తు పెట్టుకున్నారని వారు తెలిపారు. ఆనాడు దివంగత నేత స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత పేద ప్రజలకు కిలో బియ్యం రెండు రూపాయలు, పేదలకు గృహాలు, రేషన్ కార్డులు, రోడ్లు, మంచినీరు, విధ్య, వైద్యంతో పాటు మండల తహసిల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేశారన్నారు. గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి ఎంతో కృషీ చేశారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పింఛన్లు 4000 రూపాయలు పెంచిందని, సంవత్సరానికి 3 గ్యాస్ బండలు ఫ్రీగా ఇస్తామని చెప్పి అది అమలు చేసిందని, అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు దూసుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు సామల బాబూజీ రావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి, టీడిపి మాజీ మండల అధ్యక్షులు వి రామస్వామి, సర్పంచులు లక్ష్మణ్, ధన్య, శివశంకర్, అరకు అసెంబ్లీ మహిళ ఉపాధ్యక్షురాలు సన్యాసమ్మ, పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పి కామేశ్వరరావు, సీనియర్ నాయకులు సిహెచ్ చిరంజీవి పడాల్ , కొండలరావు, నాయకం శంకర్రావు, రఘుపతి పడాల్, రామన్న, పరుశురాం ,ముకుంద పడాల్, గోపాలరావు, టిడిపి యువ నాయకులు మజ్జి చిన్ని, రామారావు, కామేశ్వరరావు, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

డి ఎల్ పి ఓ అధికారి పిఎస్ కుమార్.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 29:-** చింతపల్లి పంచాయతీ కేంద్రంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో ఘన వ్యర్థాల నిర్వహణపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యు.శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత పాల్గొని శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర 2025 లక్ష్యాల్లో భాగంగా, గ్రామాల పరిశుభ్రతను పెంపొందించే ఉద్దేశంతో కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, గ్రామాల పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషించే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు. ఇందులో ఇంటింట చెత్త సేకరణ, తడి చెత్త నుండి ఎరువుల తయారీ, పొడి చెత్తను తిరిగి ఉపయోగించే విధానాలు గురించి వివరించారని తెలిపారు. పర్యావరణ అనుకూలమైన విధానాల అమలులో భాగంగా వర్మీ కంపోస్టింగ్ ప్రాధాన్యతను తెలియజేశారు. చింతపల్లి కేంద్రంలో వర్మీ వానపాములను విడుదల చేసి, తడి చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చే విధానాన్ని ప్రోత్సహించారు. ఇది వ్యవసాయానికి మేలైన ఎరువుగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ హిత చర్యలు చేపట్టి, పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు, చెత్తను సంపదగా మలిచేందుకు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. వివిధ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్ల స్మశాన వాటికకు ప్రహారీ నిర్మించండి.

ప్రజా ప్రతినిధులను విన్నపములు గ్రామస్తులు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 29:-** చింతపల్లి పంచాయతీ అంతర్లగ్రామానికిసమీపంలోని స్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలని గ్రామస్తులు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలువురు మాట్లాడుతూ, గ్రామంలో ఎవరు మృతి చెందినా వారి అంత్యక్రియలు ఈ స్మశానంలో నిర్వహించాల్సి వస్తుందని, అయితే స్మశానం బహిరంగంగా ఉండటంతో చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లేటప్పుడుభయపడుతున్నారు తెలిపారు. స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మిస్తే గ్రామస్తులకు గౌరవంతో అంత్యక్రియలునిర్వహించేందుకు అవకాశముంటుందని, అలాగే గ్రామ పరిసరాల పరిశుభ్రత కూడా మెరుగుపడుతుందని గ్రామస్థులుఅభిప్రాయపడుతున్నారు. అదే క్రమంలో స్మశానం వెలుపలకు వెళ్లేందుకు ప్రధాన రహదారి నుండి సిమెంటు రహదారిని నిర్మింపజేయాలని, దానివల్ల వర్షాకాలంలో అక్కడికి వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో, అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి, స్మశాన వాటికకు ప్రహరీతో పాటు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కవడం సోమరాజు, ముట్టడం రామారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ద

## జాతీయ స్థాయి యూత్ పార్లమెంటుకు విశాఖ నోడల్ ఏరియా నుంచి ముగ్గురు విద్యార్థి నిలు ఎంపిక







నెహ్రూ యువ కేంద్ర యువ అధికారి జి. మహే శ్వరరావు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 29 :** జాతీయ స్థాయి యూత్ పార్లమెంట్ కు విశాఖ పట్నం నోడల్ ఏజెన్సీ నుండి ముగ్గురు ఎంపికై నట్లు నెహ్రూ యువ కేంద్ర యువ అధికారి జి. మహేశ్వర రావు తెలియజేశారు. జ్యోత్స్న, లాస్య, శివాని ఈ ముగ్గురు వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి యువ పార్లమెం ట్ పార్లమెంట్ లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని తొమ్మిది నోడల్ ఏరియాలో ప్రాథమిక స్థాయి ఎంపిక నిర్వహించి ఒక్కొక్క ప్రాంతం నుంచి పది మంది చొప్పున రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. గుంటూరు ఆచార్య నాగార్జు న విశ్వ విద్యాలయంలో మార్చి 28 వ తేదీన నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో 90 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. రాష్ట్రం నుంచి కేవలం ముగ్గురుకి మాత్రమే జాతీయ స్థాయి పోటీలకు అవకాశం ఉండగా ఆ ముగ్గురు విశాఖపట్నం నోడల్ ఏరి యా నుంచి ఎంపిక అయ్యారని మహేశ్వరరావు తెలియజేశారు.

## మైనరు డ్రైవింగు కు స్వస్తి పలకాలని

- యువతకు పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ
- మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులు, వాహనదారులకు విజ్ఞప్తి చేసిన జిల్లా ఎస్పీలి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ విజయనగరం, మార్చి 29 :**మైనరు డ్రైవింగ్ కు పాల్పడిన వారిపై 2024లో 2747 కేసులు, 2025 (మార్చి వరకు) 976 కేసులు నమోదు చేసినట్లుగ మైనరు డ్రైవింగు తో చట్టపరమైన చిక్కులు తప్పవని, 18సం.లు లోపు వయస్సు కలిగిన వ్యక్తులు వాహనాలు

నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి వ్యక్తులు డ్రైవింగు చేయుట వలన రహదారి ప్రమాదాలు, అనర్థాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 29న అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - మైనర్లు వాహనాలు నడపడంలో తగినంత

అనుభవం, ప్రమాదాలను అంచనా వేసే నేర్పు లేకపోవడం, వాహనాల వేగాన్ని నియంత్రించ లేక పోవడం, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు తరుచూ ఉల్లంఘించడం, రహదారి భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటా యన్నారు. మైనర్లు వాహనాలు నడుపుట వలన కలిగే అనర్థాలకు వాహన యజమాను లు, వారి తల్లిదండ్రులు చట్టరీత్యా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మైనర్లు వాహ నాలు నడిపి ప్రమాదాలకు కారకులైతే ప్రమాద భీమాను చెల్లించేందుకు సదరు భీమా కంపె నీలు నిరాకరిస్తాయన్నారు. మైనర్లుకు వాహ నాలు నడిపే అర్హత లేని కారణంగా భీమా చెల్లింపులు నిరాకరిస్తే, ఆ ఆర్థిక భారం కుటుం బంపైనే పడుతుందని, భీమా సొమ్ము చెల్లిం చాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే పడుతుందన్నారు. ఈ కారణంగా కుటుంబ

సభ్యులు ఆర్థికంగా సొమ్మును నష్టపోవాల్సి వస్తుందన్నారు. మైనర్లు వాహనాలు నడు పుటలో అనుభవం లేని కారణంగా ఇతరుల ప్రాణాలకు, రహదారిలో నడిచే వ్యక్తుల ప్రాణా లకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.కావున, వాహనదారులు, మైనర్లు తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు నడిపే అర్హత (లైసెన్సు) లేకుండా డ్రైవింగుకు అనుమతించవద్దన్నారు. డ్రైవింగుకు సంబంధించి శిక్షణ పూర్తయి, నిర్ధే శించిన వయస్సు వచ్చిన తరవాతనే లైసెన్సు పొంది, వాహనం నడిపే అర్హత సాధించిన తరువాతనే డ్రైవింగుకు ఉపక్రమించాలని కోరారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత పట్ల సంపూర్ణమైన అవగాహనదకలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగు వలన కలిగే ఇబ్బందులు, అనర్థాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపేందుకు మైనర్లు దూరంగా ఉండాలన్నారు. చట్టపరమైన నిబంధనలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్న వాస్తవాన్ని గుర్తించాల న్నారు. కావున, వాహనాలను డ్రైవింగు చేసేందుకు మైనర్లును అనుమతించ వద్దని,

వాహన యజమానులు, తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు

## హైదరాబాద్ రవీంద్ర భారతి స్థాయిలో మధురవాడలో అధునాతన కళా వేదిక



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**బిమిలి, పెన్ పవర్,మార్చి 29 :**హైదరాబాద్ రవీంద్ర భారతి స్థాయిలో మధుర వాడ లో కళా వేదికను త్వొందర్లోనే అందుబా టులోకి తీసుకు రానున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. శనివారం కళాభారతిలో జరిగిన లీడర్ జాతీయ నాటకో త్సవాల ముగింపు సభలో ఆయన మాట్లా డారు. వి.ఎం.ఆర్.డి.ఎ. ఆధ్వర్యంలో 5 ఎకరాల సువిశాలమైన స్థలంలో అధునాతనమైన క్రీడా, సాంస్కృతిక ప్రాంగణాన్ని నిర్మించనున్నామని చెప్పారు. కళలకు పుట్టినిల్లయిన ఉత్తరాంధ్రలో నాటక రంగాన్ని ప్రోత్సహించాలనే ఆశయంతో వి.వి.రమణమూర్తి చేస్తున్న ప్రయత్నం అభినం దనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టుగా ఉంటూ నే స్టీల్ ప్లాంట్ వంటి సామాజిక అంశాలపైన గళాన్ని వినిపిస్తున్నారన్నారు. డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ గురజాడ అప్పారావు, ఘంటసాల, శ్రీశ్రీ, రావి శాస్త్రి, ఆరుద్ర, సిరివెన్నెల సీతా రామశాస్త్రి వంటి అనేక మంది కళాకారులను ఈ ప్రాంతం అందించిందన్నారు. ఆ వారసత్వాన్ని రైటర్స్ అకాడమీ తరపున రమణమూర్తి కొనసాగి స్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, లీడర్ సంపాదకుడు వి.వి.రమణమూర్తి తదితరులు మాట్లాడారు. అనంతరం ప్రదర్శిం చిన ది టైగర్ మ్యాన్ మలయాళం నాటకాన్ని హెూం మంత్రి వి. అనిత కూడా వీక్షించారు.





## 17 మంది చిన్నారులను ఆసుపత్రికి తరలింపు

- అనారోగ్యంతో ఉన్న చిన్నారులను మెరుగైన చికిత్సలు అందించడానికి ముంచంగిపుట్టు సిహెచ్సిలో తరలింపు.
- వైద్యులు డిఐఓ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శ్యామ్ ప్రసాద్, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 29.**మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో సుత్తి గూడ, కర్లపొదొర్ గ్రామాలలో డిఐఓ డాక్టర్ ఎం.కిరణ్ కుమార్, లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్, లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాథ్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో జ్వరం, దగ్గులతో బాధపడుతున్న 17 మంది చిన్నారులను గుర్తించారు. వారిని ముంచంగిపుట్టు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో తరలించారు. ఈసందర్భంగా డిఐఓ డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ గ్రామస్థులతో మాట్లాడుతూ.. ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చిన వెంటనే ప్రభుత్వ హాస్పిటల్లో చేరాలని, ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలనీ, దీనికి తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలని కోరారు. మీ పిల్లలకు ప్రత్యేక చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. డాక్టర్ శ్యామ్ మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, అనారోగ్య సమస్య వచ్చిన వైద్య సిబ్బందికి సంప్రదించాలని వివిధ విషయాల పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది భూపతిరాజు, రాజారావు, జానకి, పర్సురాం, ఆశ వర్కర్లు వి పన్నో, డొమిని తదితరులు పాల్గొన్నారు.

## వ్యాన్ డ్రైవర్ల సమస్యలకు 15 రోజులు గడువు ఇవ్వాలి

**పద్మనాభం. పెన్ పవర్ మార్చి. 29 :** పద్మనాభంలో సిఐటియు ఆధ్వర్యంలో మినీ వ్యాన్ డ్రైవర్లకు. మినీ వ్యాన్ యాజమాన్లకు జీతాలు ఇతర డిమాండ్లపై జరిగిన చర్చలలో తాత్కాలిక వాయిదా! డిమాండ్లు నెరవేర్చడానికి 15 రోజులు గడువు కావాలని మినీ వ్యాన్ యజమానులు! మాట్లాడుతూ కొంతమంది యజమానులు క్యాంప్ వెళ్ళారని వారు వచ్చిన తర్వాత 15 రోజుల్లో మళ్లీ చర్చించి మీ డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు! దీనికి మినీ వ్యాన్ డ్రైవర్ సంఘం ప్రతినిధుల తరఫున సిఐటియు నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి ఎస్ అప్పలనాయుడు ఆర్ సురేష్ బి నాగరాజు ఎస్ పరమేష్ పాల్గొన్నారు.

# గూగుల్ తో టీటీడి ఒప్పందం



**తిరుమల, మార్చి 29, పెన్ పవర్:** తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు నానా కష్టాలు పడతారు. సుదూర ప్రాంతాల నుంచి అక్కడికి వస్తుంటారు. ఒక్కసారి శ్రీవారిని దర్శించుకుంటేచాలని కొందరు అనుకుంటారు. మరికొందరైతే ప్రతీ ఏడాది వెళ్తున్నారు. ప్రతీ రోజూ వేలల్లో భక్తులు అక్కడికి వస్తుంటారు. అయినా గంటల తరబడి భక్తులు క్యూ కాంప్లెక్సుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు టీటీడీ చర్యలు చేపడుతోంది. దీనికి టెక్నాలజీని వినియోగించుకోవాలని భావిస్తోంది. సీఎం చంద్రబాబు సూచన మేరకు గూగుల్‌తో ఒప్పందానికి రెడీ అవుతోంది. టీటీడీ-గూగుల్ మధ్య మరో వారంలో ఒప్పందం జరగనుంది. ఈ ఒప్పందం ప్రకారం తిరుమలకు వచ్చే భక్తుల దర్శనాలతోపాటు వసతి, వివిధ సేవల కోసం గూగుల్ సాయం తీసుకోనుంది. తిరుమలకు ఏ సీజన్‌లో భక్తులు అధికంగా వస్తున్నారు? రద్దీ ఎక్కువగా ఎక్కడ ఉంటోంది? ఏ టైమింగ్ ఎక్కువగా దర్శించుకుంటున్నారు? అనే సమాచారం టీటీడీ తెలియనుంది. అందుకు అనుగుణంగా గూగుల్ తన సేవలు అందించనుంది. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేసుకోవడానికి వీలవుతుంది. దర్శనానికి సంబంధించిన విధివిధానాలు, డ్రెస్ కోడ్, స్థానికంగా అనుసరించాల్సిన నియమాల గురించి ఏఐ సాయంతో భక్తులు తెలుసుకోవడం ఇక ఈజీ అవుతుంది. దేశ విదేశాల నుంచి భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వారి భాషల్లో సమాచారం అందించనుంది. ఒప్పందం తర్వాత గూగుల్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. గతంలో ఎదురైన ఘటనలు దృష్టిలో ఉంచుకుని మార్పులు చేర్పులు చేయనున్నారు. ఆ తర్వాత ఏఐని వినియోగించనున్నారు. కొన్ని దేవాలయాలు ఏఐని వినియోగిస్తున్నాయి. కేవలం భక్తులకు సమాచారం అందించడానికే పరిమితమైంది. తిరుమలలో ఏఐ సేవలు ఉచితంగా అందించడానికి గూగుల్ ముందుకొచ్చింది. గూగుల్ మ్యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీ గురించి భక్తులు తెలుసుకోవడం వీలవుతుంది. ముఖ్యంగా భక్తులు ఎక్కువగా గదుల కోసం సీఆర్వో కార్యాలయం వస్తుంటారు. ఆ తర్వాత అన్న ప్రసాద కేంద్రం, కల్యాణ కట్ట వద్ద రద్దీ, ఆరోగ్య కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో ఇకపై ఎవర్నీ అడగాల్సిన అవసరం ఉండదు. నేరుగా ఫోన్ ద్వారానే సమాచారం తెలుసుకోవచ్చు. వారి ఫోన్‌లకే ఆయా నోటిఫికేషన్లు వస్తాయి. తిరుమలలో గూగుల్ ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనుంది. తద్వారా అనుమానితులు, నిందితులు ఎవరైనా సంచరిస్తున్నారా? అన్నది నేరుగా విజిలెన్స్ సిబ్బందికి తెలియనుంది. దీంతో వారిపై నిఘా ఉంచేందుకు వీలవుతుంది. నిందితుల ఫొటోలు నిక్షిప్తంగా ఉంటాయి కూడా. ఏఐ ద్వారా దళారులకు అడ్డుకట్ట వేయవచ్చు. ఫలితంగా మోసపోయే భక్తుల సంఖ్య తగ్గడం ఖాయమన్నది టీటీడీ ఆలోచన. గూగుల్ ఏఐ ప్రాజెక్టు సక్సెస్ అయితే ఒక్కో భక్తుడికి శాశ్వత ఐడీ రానుంది. రాబోయే రోజుల్లో భక్తులు ఆ ఐడీ ద్వారానే దర్శనం, సేవలు, గదుల బుకింగ్ చేసుకోవచ్చు. ఆ భక్తుడు తిరుమల వచ్చినప్పుడు తన ఫోన్ ద్వారా సంబంధిత సేవలు తెలుస్తాయి. ఎవరెన్నిసార్లు దర్శనానికి వచ్చారు? ఎన్ని గదులు తీసుకున్నారనేది సమాచారం టీటీడీ వద్ద ఉండనుంది. కేవలం సమాచారానికి షేర్ చేయడానికి మాత్రమే కాకుండా రెండో వైపు తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందించే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది.

# సూర్యలంక బీచ్ కు మహర్దశ



**ఒంగోలు, మార్చి 29,పెన్ పవర్:** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి 97.52కోట్లు కేటాయించింది. రాష్ట్ర పర్యాటక శాఖ టూరిజం సమర్పించినడీపీఆర్ కు అనుగునంగా ఈ నిధులు కేటాయింపు జరిగింది. సూర్యలంక కు వచ్చే పర్యాటకులు ప్రపంచ స్థాయి పర్యాటక అనుభూతిని పొందేలా ఈ నిధులు ఖర్చు చేస్తామని రాష్ట్ర పర్యాటకమంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ నిధుల్లో పర్యాటకానుభూతిని మెరుగుపరచడానికి, కొత్త అంశాలను రూపొందించేందుకు ?15.43 కోట్లు, షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధికి ?4.37 కోట్లు, స్థి పర్యాటక వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం ?7.76 కోట్లు ఖర్చు చేస్తారు. అలాగే బ్యాక్ వాటర్ కోసం ?11.69 కోట్లు, సూర్యలంక ఎక్స్ పీరియన్స్ అభివృద్ధికి ?19.36 కోట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ?18 కోట్లు వినియోగించనున్నారు. ఇంతకు ముందే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల కోసం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 172.34 కోట్లు మంజూరు చేసింది. ఈ ఆమోదంతో, ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం నిధులు ?269.86 కోట్లకు చేరాయి. బాపట్ల జిల్లా సూర్యలంకలోని బీచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. కొత్త రాజధాని అమరావతికే కాదు.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు కూడా సమీపంలో ఉన్న బీచ్ సూర్యలంక. హైదరాబాద్ నుంచి 320 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. ఇప్పటికే ఉన్న అద్దంకి-నార్కెట్‌పల్లి హైవేను నర్సరావుపేట వద్ద నుంచి బాపట్లతో కలిపేలా మరో నాలుగు వరుసల హైవేకు ఈ మధ్యనే ఆమోదం తెలిపారు. అది పూర్తైతే... హైదరాబాద్ నుంచి నేరుగా బీచ్‌కు ఫోర్‌లేన్ జాతీయ రహదారి వచ్చేస్తుంది. కోస్తా జాతీయ రహదారిని ఇప్పటికే డవలప్ చేశారు. ఇక బాపట్ల బీచ్ కేవలం సముద్ర తీరం మాత్రమే కాదు. దీంట్లోకి ఓ కెనాల్ కూడా కలుస్తుంది. దాంతో బ్యాక్‌వాటర్ టూరిజం ను కూడా డవలప్ చేయొచ్చు. అమరావతికి సముద్రతీరాన ఉన్న ప్రధాన అట్రాక్షన్ సూర్యలంక. ఇప్పటికే ఇక్కడ టూరిజం శాఖ హరిత రిసార్టులు నిర్వహిస్తోంది. ఇది కాకుండా కొన్ని ప్రైవేట్ రిసార్టులున్నాయి. సూర్యలంకను గ్లోబల్ ఐకానిక్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంలో భాగంగా స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ పథకం కోసం 101కోట్లకు డీపీఆర్ ఇచ్చింది. ఇందులో బీచ్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయడం, లాండ్ స్కేపింగ్, ఫ్లోటింగ్ రెస్టారెంట్, సైక్లింగ్ జాగింగ్ ట్రాక్ ల అభివృద్ధి, సెయిలింగ్ క్లబ్ వంటి అంశాలున్నాయి. బీచ్‌లో ఐకానిక్ ధ్యానమందిరం కన్వెన్షన్ సెంటర్‌ను కూడా ప్రతిపాదించారు. బీచ్‌లో కలిసే కాలువపైన హౌస్ బౌటింగ్, ఫ్లొటొంగ్ రెస్టారెంట్ ను ప్రపోజ్ చేశారు. ఇది కాకుండా సూర్యలంక సమీపంలో ప్రైవేట్ భాగస్వామ్యంలో 650కోట్లతో ఫైవ్ స్టార్ హోటళ్లు, రిసార్టులు వస్తున్నాయని కూడా డీపీఆర్‌లో పేర్కొన్నారు. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్ట్ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ చేపట్టిన ఒక పర్యాటక అభివృద్ధి కార్యక్రమం. ఇది స్వదేశ్ దర్శన్ ప్రాజెక్ట్ కి కొత్త రూపం, దీని ద్వారా దేశీయ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడం, స్థానిక ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం, రోడ్లు, హోటళ్లు, పార్కింగ్, సమాచార కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించడం, భారతీయ సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలను ప్రోత్సహించడం వంటివి ఈ ప్రాజెక్టులో చేపడతారు. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రత్యేకంగా సమగ్ర పర్యాటక ప్రణాళికపై దృష్టి సారిస్తుంది. ఇందులో రూరల్, ఎకోటూరిజం, ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది.

# పాపం...సుజనాచౌదరీ

**విజయవాడ, మార్చి 29, పెన్ పవర్:)** బీజేపీ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు సుజనా చౌదరికి ఈసారి రాజకీయంగా కలసి రాలేదని అనుకోవాలి. బీజేపీలో ఉన్నప్పటికీ ఆయన కేవలం ఎమ్మెల్యేగా ఒక నియోజకవర్గానికి పరిమితం కావాల్సి వచ్చింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఆయన ఢిల్లీలో ఒక ఊపు ఊపిన నేత నేడు మౌనంగానే ఉంటున్నారు. తన నియోజకవర్గానికే పరిమితి అయ్యారు. కాదు.. కాదు.. నియోజకవర్గానికి.. అందులోనూ విజయవాడలోని ఒక ప్రాంతానికే పార్టీ పరిమితం చేసిందని చెప్పక తప్పదు. సుజనా చౌదరి సామాజికంగా, ఆర్థికంగా బలమైన నేత. టీడీపీ నుంచి బలమైన నేతగా ఎదిగినా 2019 ఎన్నికల్లో పార్టీ రాష్ట్రంలో ఓటమి పాలయిన తర్వాత సుజనా చౌదరి బీజేపీలోకి జంప్ అయ్యారు. అప్పటి వరకూ కేంద్ర మంత్రిగా ఆయన రాష్ట్రంలో పర్యటిస్తూ హల్ చల్ చేసేవారు. ఆయన తనకంటూ ఒక ఇమేజ్ ను ఏర్పరుచుకున్నారు. కానీ బీజేపీ ఆయన ను ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టినట్లయిందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో సా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి పోటీ చేశారు. పార్టీ కూడా వెంటనే ఆయన కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చింది. ఎంపీ టిక్కెట్ ఆశిస్తే ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి మొదటి దెబ్బ కొట్టిందంటారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కూటమిలోని మూడు పార్టీలూ ఒక్కసారి కూడా గెలిచిన దాఖలాలు లేవు. తెలుగుదేశం పార్టీ ఒక్కసారి గెలిచింది కానీ అదీ 1983లో మాత్రమే. అంటే ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పుడు మాత్రమే ఇక్కడ టీడీపీ గెలిచింది. 1983 తర్వాత తెలుగుదేశం పార్టీకి ఇక్కడ విజయం అనేది దొరకలేదు. అంటే నలభై ఏళ్లకు పైగానే పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ జెండా చూడటం లేదనే చెప్పాలి. 2009లో వెల్లంపల్లి శ్రీనివాస్ ఇక్కడి నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా గెలిచారు. అయితే ఇక్కడ నుంచి సుజనా చౌదరి ఎట్టకేలకు నెగ్గుకొచ్చారు. గెలిచి చూపించారు. పార్టీ నాయకత్వం కూడా ఊహించలేదంటారు. ఆ నియోజకవర్గం చరిత్ర చూస్తే ఎవరైనా అక్కడి నుంచి పోటీ చేయడానికి భయపడే పరిస్థితి ఉంటుంది. ఈ నియోజకవర్గంలో ముస్లింలే ఎక్కువగా ఉంటారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి 1972లో అసిబ్ బాషా, 1989లో ఎంకే బేగ్, 1999లో కాంగ్రెస్, 20214లో వైసీపీ నుంచి జలీల్ ఖాన్ , 20024లో కమ్యునిస్టు పార్టీ అభ్యర్థిగా నాజర్ వలి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. వామపక్షాలు కూడా బలంగా ఉన్నాయి. అంటే ఆ ఓటు బ్యాంకు సుజనాకు రావడం కష్టమేనని భావించి టిక్కట్ ఇచ్చిందా? అన్న అనుమానాలు అందరిలోనూ కలిగాయి. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ సుజనా చౌదరి గెలుపొందారు. సుజనా చౌదరి తాను ఎమ్మెల్యేగా గెలవడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి పదవి రావడం ఖాయమని భావించారు. కానీ ఆయన ఆశలుతలకిందులయ్యాయి. 2014లో కమ్మ సామాజికవర్గం నుంచి కామినేని శ్రీనివాసరావుకు అప్పట్లో మంత్రి పదవి లభించడంతో అదేకోటాలో తనకు లభిస్తుందనిగట్టిగా నమ్మకం పెట్టుకున్నా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. సత్యకుమార్ కు మంత్రి పదవి లభించడంతో సుజనా తీవ్ర నిరాశకు గురయ్యారు. అప్పటి నుంచి పెద్దగా పార్టీలో యాక్టివ్ గా లేకపోవడంతో పాటు తన నియోజకవర్గానికే పరిమితం అవుతున్నారు. అలాగని పార్టీ కేంద్ర నాయకత్వాన్ని కాదనే సాహసాన్నిసుజనా చౌదరి చేయరన్నది వాస్తవం. ఎందుకంటే కేంద్ర నాయకత్వంతో పెట్టుకుంటే పాత కేసులు తిరగదోడే అవకాశముండటంతో సమయం కోసం వెయిట్ చేయడం తప్ప సుజనా చేయగలిగిందేమీ లేదు.

# నెక్ట్స్ ఎవరు...

**గుంటూరు, మార్చి 29, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ కు సొంత పార్టీలో పనిచేసిన వారే శత్రువులుగా మారుతున్నారు. వారిని రెచ్చగొట్టే మాటలు మాట్లాడటంతోనే వారు నిజాలు బయటపెడుతున్నారు. వారే ఇప్పుడు ప్రధానంగా ఆరోపణలు చేస్తుండటంతో అందుకు బలమైన ఆధారాలను బయటపెడుతూ జగన్ ను కొంత డైలమాలో పడేస్తున్నారు. బాలినేని శ్రీనివాసులురెడ్డి, విజయసాయిరెడ్డి, లావు శ్రీ కృష్ణ దేవరాయలు వీళ్లు ముగ్గురు 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన వారే. వీరిలో ఒకరు మంత్రి పదవి చేపట్టగా, మరొకరు ఎంపీగా గెలిచారు. మరొకరు రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే వీరు చేస్తున్న ఆరోపణలకు టీడీపీకి ఊతమిచ్చినట్లయింది. ఎందుకంటే కొన్నేళ్ల పాటు పార్టీలో ఉండి దగ్గరగా చూసిన వ్యక్తులు కావడంతో వారు చెప్పే మాటలను కూడా ప్రజలు విశ్వసించే అవకాశముంది అయితే వెళ్లిన నేతలను గెలుకుతున్నందునే వారు విమర్శలు చేస్తున్నారంటున్నారు. విజయసాయిరెడ్డి తన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. అప్పుడు కూడా జగన్ విషయంలో ఆయన మాట తూలలేదు. తనకు రెండు సార్లు రాజ్యసభ పదవి ఇచ్చిన జగన్ కు ధన్యావాదాలు సాయిరెడ్డి తెలిపారు. వైఎస్ కుటుంబం అంటే వల్లమాలిన ప్రేమ అని కూడా చెప్పారు. కానీ ఆ తర్వాత జగన్ ఒక మీడియా సమావేశంలో సాయిరెడ్డి గురించి చేసిన వ్యాఖ్యలు ఆయనకు ఆగ్రహాన్ని తెప్పించాయని అంటున్నారు. విజయసాయిరెడ్డి లాంటి వాళ్లు కూడా భయపడితే.. బెదిరిస్తే.. ప్రలోభాలు చూపితే లొంగిపోతే ఎలా అని ప్రశ్నించారు. దీంతో సాయిరెడ్డికి కాలి మద్యం కేసులో ఉన్న విషయాలను కక్కేసారు. సాయిరెడ్డి విషయాన్ని జగన్ ప్రస్తావించకపోయి ఉంటే ఈ విషయాన్ని ఆయన బయటపెట్టి ఉండేవారు కాదంటున్నారు. ఇక నరసరావుపేట ఎంపీగా పనిచేసిన లావు శ్రీ కృష్ణదేవరాయలు కూడా అంతే. ఆయన పార్టీ మారి టీడీపీలో చేరినా తన పని తాను చేసుకుంటున్నారు. పెద్దగా విమర్శలు చేయడం లేదు. జగన్ పేరు ఎక్కడా లావు శ్రీ కృష్ణదేవరాయలు ఈ పదినెలల కాలంలో ప్రస్తావించలేదు. గత ఐదేళ్లలో జరిగిన విషయాలను కూడా బయట పెట్టలేదు. తన మానాన తన పని చేసుకుని పోతున్న లావు శ్రీ కృష్ణదేవరాయలను మాజీ మంత్రి విడదల రజనీ గెలికారు. తన ఫోన్ ను ట్యాపింగ్ చేశారని, లావుపై ఆరోపణలు రజనీ చేయడంతో ఆయన వెంటనే లోక్ సభలోనే మద్యం కుంభకోణం జరిగిందని, రెండు వేలకోట్లు దుబాయ్ తరలించినట్లు చెప్పారు. అంతటితో ఆగకుండా నేరుగా అమిత్ షాను కలసి ఈడీ అధికారుల చేత సోదాలను నిర్వహించాలని కూడా కోరారు. ప్రస్తుతం మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా ఉంది. మద్యం కుంభకోణం విషయంలో జగన్ కు ప్రధాన శత్రువులుగా మారింది సొంత పార్టీ నేతలే. తొలుత విజయసాయిరెడ్డి ఈ విషయం బయటపెట్టారు. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరును విజయసాయిరెడ్డి బయట పెట్టారు. తర్వాత లావు వచ్చి ఎన్ని నిధులు చేతులు మారింది చెప్పారు. ఇక బాలినేని కూడా తన డిజిటల్ సంతకాన్ని ఉపయోగించి నిర్ణయాలు తీసుకున్నారని కూడా ఆరోపించారు. బాలినేని విషయంలోనూ గెలుక్కోవడంతో పాటు ఆయనను వైసీపీ నేతలు టార్గెట్ చేయడంతో శ్రీనివాసులు రెడ్డి కూడా బయటపడ్డారు. ఇంకా చాలా విషయాలు బయటపెడతామంటూ హెచ్చరిస్తున్నారు. ఇలా ఎలా చూసినా కెలుక్కోవడం ఎందుకు? కక్కించుకోవడం ఎందుకు? అన్న ప్రశ్న ఇప్పుడు సర్వత్రా వినిపిస్తుంది.

## రాప్తేడులో రంజుగా రాజకీయం

**అనంతపురం, మార్చి 29, పెన్ పవర్:** రాప్తాడు.. రాయలసీమలో అత్యంత సున్నితమైన నియోజకవర్గం. ఇక్కడ రాజకీయం ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉంటుంది. పరిటాల ఫ్యామిలీ వర్సెస్ తోపుదుర్తి కుటుంబం ఇందుకు కారణం. తాజాగా రాప్తాడులో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు అలర్ట్ అవ్వడంతో ఘర్షణలు జరగలేదు. రాప్తాడు రాజకీయం మళ్లీ వేడెక్కింది. టీడీపీ వర్సెస్ వైసీపీ ఫైట్ ఉద్రిక్తతకు దారితీసింది. వివిధ స్థానాలకు గురువారం జరిగిన మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు ఉద్రిక్తతకు కారణమయ్యాయి. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఘర్షణకు దారితీశాయి. రాప్తాడులో అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ స్థానాలకు గురువారం మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు జరిగాయి. రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది..రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదాపడడంతో మండలానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు సుజాత, సాయిలీల, ఆదిలక్ష్మి, భారతి, వెంకటలక్ష్మి, చిన్నకొండయ్యలను బైండోవర్ చేయడం కోసం పోలీసులు పెనుకొండ తహసీల్దార్ వద్దకు తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ గిరిజ అక్కడికి వచ్చారు. తమ పార్టీ ఎంపీటీసీ సభ్యులను బయటకు పంపాలని డిమాండ్ చేశారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన అనుచరులతో కలసి తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించారు. ఆయన్ను పోలీసులు అడ్డుకుని బయటకు పంపారు..అదే సమయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కడికి వచ్చారు. పరిటాల శ్రీరామ్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. పోటీగా వైసీపీ కార్యకర్తలు జగన్, ప్రకాష్ రెడ్డికి మద్దతుగా నినాదాలు చేశారు. పోటాపోటీ నినాదాలతో తహసీల్దార్ ఆఫీస్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరువర్గాలను కంట్రోల్ చేశారు. అయినా నినాదాలు ఆగలేదు..తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇక్కడేం పని అని తోపుదుర్తి పోలీసులను ప్రశ్నించారు. టీడీపీ లీడర్ల నినాదాలపై ఆగ్రహించిన ప్రకాష్ రెడ్డి.. వారిపైకి దూసుకెళ్లారు. ఈ సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వెంటనే పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలీసుల చర్యలపై ఆగ్రహించిన ఉషశ్రీచరణ్, గిరిజ పార్టీ శ్రేణులతో కలసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. బైండోవర్ చేసిన తరువాత ఎంపీటీసీ సభ్యులను అధికారులు బయటకు పంపారు. వారిలో ఐదుగురు ఎంపీటీసీలు వైసీపీ నాయకులతో వెళ్లారు. ఒకరు మాత్రం టీడీపీ నాయకులతో వెళ్లిపోయారు. తాజాగా పరిస్థితుల నేపథ్యంలో.. రాప్తాడు నియోజకవర్గంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. రామగిరి మండలంలో ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు చేపట్టారు. సున్నితమైన గ్రామాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు.

# 284 మంది భారతీయుల దగ్గరే రూ. 98 లక్షల కోట్లు

**ముంబై, మార్చి 29, పెన్ పవర్:** దేశంలోనే అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ బాస్ ముకేశ్ అంబానీ.. ప్రపంచంలోని టాప్-10 కుబేరుల జాబితాలో ఈసారి స్థానం కోల్పోయారు. ఏడాది వ్యవధిలోనే ఆయన సంపద విలువ 13 శాతం తగ్గి రూ. 8.6 లక్షల కోట్లకు పరిమితమైంది. అయినప్పటికీ.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మరోవైపు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ. 1 లక్ష కోట్ల మేర పెరిగి రూ. 8.4 లక్షల కోట్లకు చేరుకుంది. హురూన్ విడుదల చేసిన 2025 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. కనీసం రూ. 8500 కోట్ల సంపద (1 బిలియన్ డాలర్) ఉన్న వారితో హురూన్ లిస్ట్ విడుదల చేసింది. భారత జీడీపీ రూ. 350 లక్షల కోట్లలో, కుబేరుల సంపద దాదాపు మూడో వంతు ఉన్నట్లు హురూన్ పేర్కొంది. రిలయన్స్ గ్రూప్‌లోని ఇంధనం, రిటైల్ వ్యాపారాలలో వృద్ధి మందగించడం సహా అమ్మకాలు తగ్గడం, రుణ భారం పెరగడం వంటి కారణాలతో.. ముకేశ్ అంబానీ సంపద 13 శాతం తగ్గింది.

2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పడిపోయాయి. తర్వాత గత ఏడాది కాలంలో వాటి విలువ తిరిగి పెరగడంతో అదానీ సంపద గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే 13 శాతం పెరిగింది.

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ (రూ. 3.5 లక్షల కోట్లు) దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఆమెకు తండ్రి శివనాడార్ నుంచి హెచ్‌సీఎల్‌లో 47 శాతం వాటా బదిలీ కావడం ఇందుకు కారణం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. మహిళా కుబేరుల్లో ఆమె 5వ స్థానంలో నిలిచారు. సగటు సంపదలో భారత్.. చైనాను మించిపోయింది. భారత కుబేరుడి సగటు సంపద రూ. 34,514 కోట్లు కాగా.. చైనాలో ఇది రూ. 29,027 కోట్లుగా ఉంది. ఇది భారత్‌లోని కుబేరుల సంపద పెరుగుతున్నట్టు సూచిస్తోంది. ఇక నగరాల పరంగా చూస్తే.. ముంబైలో కుబేరుల సంఖ్య 90కు చేరింది, గత ఏడాదితో పోల్చితే 11 మంది పెరిగారు. అయితే, ఆసియాలో 'కుబేరుల రాజధాని' హోదా ముంబై కోల్పోయి, షాంఘై దక్కించుకుంది.

రంగాల పరంగా చూసినట్లయితే.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 53 మంది కుబేరులు ఉన్నారు. 35 మంది కన్జ్యూమర్ గూడ్స్, 32 మంది ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన వారు.

భారత కుబేరుల సగటు వయస్సు 68 ఏళ్లుగా ఉంది. అంతర్జాతీయ కుబేరుల సగటు వయసు కంటే ఇది 2 సంవత్సరాలు ఎక్కువ. 34 ఏళ్ల శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ పిన్న వయస్కులైన కుబేరులుగా నిలిచారు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో నిలిచారు. మస్క్ సంపద 82 శాతం (182 బిలియన్ డాలర్లు) పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2025 హురూన్ రిచ్ లిస్టులో తెలుగు వ్యాపారవేత్తలు వారి కుటుంబాల గురించి తెలుసుకుందాం. దివీస్ లేబోరేటరీస్.. దివి మురళి 260వ ర్యాంకులో నిలిచారు. సంపద 10 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎంఈఐఎల్‌కు చెందిన పి. పిచ్చిరెడ్డి సంపద 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 600 వ ర్యాంకులో నిలిచారు. ఓఇఎఒ కే చెందిన పి.వి. కృష్ణారెడ్డి సంపద 5.6 బిలియన్ డాలర్లుగా ఉంది. అపోలో హాస్పిటల్స్ ప్రతాప్ సి.రెడ్డి సంపద 3.3 బి.డాలర్లు. మరో 14 మంది కూడా ఒక బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగి ఉన్నారు.

## 17 ఏళ్ళ తర్వాత చెపాక్‌లో విజయం.. డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీ అదిరిపోయే స్టెప్పులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హవా కొనసాగుతుంది. తొలి రెండు మ్యాచ్ ల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ ను వారి సొంతగడ్డపైనే చిత్తు చేసిన ఆర్సీబీ.. శుక్రవారం (మార్చి 28) చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో చెపాక్ లో జయభేరి మోగించింది. 17 ఏళ్ళ తర్వాత చెపాక్ లో బెంగళూరు జట్టు విజయం సాధించడం విశేషం. చివరిసారిగా 2008 లో ద్రావిడ్ కెప్టెన్సీలో చెన్నైలో ఆర్సీబీ నెగ్గింది. ఆ తర్వాత 17 ఏళ్లలో ఆ జట్టుకు చెన్నై గడ్డపై పరాజయాలే పలకరించాయి. అయితే ఎట్టకేలకు రజత్ పటిదార్ కెప్టెన్సీలో బెంగళూరు నెగ్గింది. ఈ మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్ లో బెంగళూరు జట్టు సెలెబ్రేషన్స్ ఓ రేంజ్ లో సాగాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ డ్యాన్స్ హైలెట్ గా మారుతుంది. రన్ ఇట్ అప్ అనే పాటకు తనదైన శైలిలో స్టెప్పులు వేశాడు. కోహ్లీ డ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. ఈ మ్యాచ్ లో కోహ్లీ 30 బంతుల్లో 31 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. పతిరానా బౌలింగ్ లో వెంటవెంటనే సిక్సర్, ఫోర్ కొట్టి సత్తా చాటాడు. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 50 రన్స్ తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు

దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 196/7 స్కోరు చేసింది. తర్వాత చెన్నై 20 ఓవర్లలో 146/8 స్కోరుకే పరిమితమైంది. దీంతో ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలు సాధించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 4 పాయింట్లతో టాప్ లో ఉంది. ఆర్సీబీ తమ తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 2 న గుజరాత్ టైటాన్స్ పై ఆడుతుంది. బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

## సండే ఒకటే మ్యాచ్.. లక్నో, KKR మ్యాచ్ జరిగేది ఆ రోజే.. వేదిక ఎక్కడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ఆదివారం అంటే క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ కిక్. ఆ రోజు రెండు మ్యాచ్ లు ఉండడంతో అభిమానులు తెగ ఎంజాయ్ చేస్తారు. అయితే రేపు కాకుండా రానున్న ఆదివారం.. అనగా 2025, ఏప్రిల్ 6న కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య జరగనున్న మ్యాచ్ లో చిన్న మార్పు చేశారు. ఆ రోజు జరగాల్సిన మ్యాచ్ ను ఏప్రిల్ 8 కి వాయిదా వేశారు. కొన్ని రోజుల క్రితం వేదికలో మార్పు చేసి అదే రోజు నిర్వహించిన బీసీసీఐ.. తాజాగా వేదిక మార్చకుండా డేట్ ఒక్కటే మార్చారు.దీని ప్రకారం ఏప్రిల్ 6 న జరగాల్సిన కేకేఆర్, లక్నో మధ్య మ్యాచ్ ఏప్రిల్ 8 న మధ్యాహ్నం 3:30 నిమిషాలకు జరుగుతుంది. ఏప్రిల్ 6 న ఒకటే మ్యాచ్ జరగనుంది. హైదరాబాద్ వేదికగా ఉప్పల్ లో సన్ రైజర్స్, గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది. సాయంత్రం 7:30 లకు ఈ మ్యాచ్ జరగనుంది. మంగళవారం (ఏప్రిల్ 8) మాత్రం రెండు మ్యాచ్ లు ఉంటాయి. మధ్యాహ్నం కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య మ్యాచ్.. సాయంత్రం చండీఘర్ వేదికగా చెన్నై పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ లు జరుగుతాయి.

**ఈ ఒక్క మ్యాచ్ కే షెడ్యూల్ లో మార్పు ఎందుకు..?**

ఐపీఎల్ షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ కోల్?కతాలోని ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్?లో జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ ఉన్న రోజే (ఏప్రిల్ 6) శ్రీరామ నవమి పండుగ ఉంది. శ్రీరామ నవమి సందర్భంగా ప్రతి యేటా కోల్?కతాలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తారు. పండుగ రోజున పశ్చిమ బెంగాల్ అంతటా దాదాపు 20వేలకు పైగా ఊరేగింపులు నిర్వహించే అవకాశం ఉంది. కోల్?కతాలో శ్రీరామ నవమి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించే అవకాశం ఉండటంతో.. అటు ఊరేగింపు వేడుకలకు.. ఇటు మ్యాచుకు బందోబస్తు ఇవ్వడం కష్టమని కోల్ కతా పోలీసులు ఐపీఎల్ మ్యాచుకు అనుమతి నిరాకరించారు.

## స్పిన్ ఆడడంలో అతడిని మించినోడు లేడు: ఆర్సీబీ స్టార్ ఓపెనర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ లో స్పిన్ ఆడగలిగే సామర్థ్యం చాలా కొద్ది మందికే ఉంటుంది. ఫాస్ట్ బౌలర్లను అలవోకగా ఆడేసే బ్యాటర్లు స్పిన్ కు మాత్రం తలవంచుతారు. కానీ కొంతమంది క్రికెటర్లు మాత్రం ఫాస్ట్ బౌలింగ్ తో పోల్చితే స్పిన్ అద్భుతంగా ఆడతారు. ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ లో హెన్రిచ్ క్లాసన్, నికోలస్ పూరన్, శివమ్ దూబే, రజత్ పటిదార్ లాంటి ఆటగాళ్లు స్పిన్ అలవోకగా ఆడేస్తారు. ప్రపంచ టాప్ స్పిన్నర్ అయినా వీరు అలవోకగా ఆడేస్తారనే పేరుంది. తాజాగా ప్రపంచ క్రికెట్ లో స్పిన్ ఎవరు బాగా ఆడతారో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓపెనర్ పిల్ సాల్ట్ చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ పై శుక్రవారం (మార్చి 28) జరిగిన మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 50 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. చెపాక్ లో 2008 తర్వాత ఆర్సీబీ తొలి సారి చెన్నైపై గెలిచింది. ఈ మ్యాచ్ తర్వాత ఆర్సీబీ స్టార్ ఓపెనర్ పిల్ సాల్ట్ తమ జట్టు కెప్టెన్ రజత్ పటిదార్ గురించి మాట్లాడాడు. " పటిదార్ కెప్టెన్సీ అద్భుతం. అతనిలా స్పిన్ ఆడే ఆటగాడిని నేను ప్రపంచ క్రికెట్ లో ఇప్పటివరకు చూడలేదు. ఒత్తిడిలోనూ చాలా ప్రశాంతంగా ఉండగలదు. సమయానికి తగ్గట్టుగా తెలివిని ప్రదర్శిస్తాడు". అని సాల్ట్ అన్నాడు. ఈ మ్యాచ్ లో పటిదార్ 32 బంతుల్లోనే 51 పరుగులు చేసి ఆర్సీబీ టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆల్‌రౌండ్ షోతో చెలరేగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. ఐపీఎల్‌లో రెండో విజయాన్ని సాధించింది. కెప్టెన్ రజత్ పటిదార్ (32 బాల్స్‌లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 51), ఫిల్ సాల్ట్ (32), విరాట్ కోహ్లీ (31) రాణించడంతో.. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 50 రన్స్ తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 196/7 స్కోరు చేసింది. తర్వాత చెన్నై 20 ఓవర్లలో 146/8 స్కోరుకే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (41) టాప్ స్కోరర్. ధోనీ (30 నాటౌట్), జడేజా (25) ఫర్వాలేదనిపించారు. రజత్ పటిదార్ కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

# అక్కడ సమంతకంటే కీర్తి బెటర్ గా!



అలయ ఎఫ్ స్టైలిష్ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు

బాలీవుడ్ లో సమంత కంటే కీర్తి సురేష్ బెటర్ గా కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుందా? వచ్చిన అవకాశాల్ని తెలివిగా ఒడిసి పట్టుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే అనిపిస్తుంది. సమంత బాలీవుడ్ ప్రయత్నా లు గురించి తెలిసిందే. మూడేళ్లగా హిందీ అవకాశాల కోసం సీరియస్ గా ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఇంత వరకూ ఒక్క సినిమాకి కూడా సైన్ చేయలేదు. కేవలం మూడు హిందీ వెబ్ సిరీస్ లు తప్ప ఇంత వరకూ ఒక్క సినిమా కి కూడా కమిట్ అవ్వలేదు. హైదరాబాద్ నుంచి ముంబైకి షిఫ్ట్ అయిన దగ్గర నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. స్టార్ హీరోలతో మంచి ర్యాప్ కూడా ఉంది. బడా నిర్మాణ సంస్థలతోనూ మంచి పరిచయాలున్నాయి. కానీ సమంత వెనుక ఏం జరుగుతుందో ఏమోగానీ సినిమా ఛాన్సులైతే రాలేదు అన్నది వాస్తవంగానే కనిపిస్తుంది. ఆమె కంటే బెటర్ గా కీర్తి సురేష్ కనిపిస్తుంది. కీర్తి సమంత తర్వాతే హిందీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటికే హిందీలో 'బేబిజాన్' అనే సినిమా కూడా చేసింది. అందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. సినిమా సక్సెస్ అయితే కళావతికి కెరీర్ అక్కడ మరింత స్పీడందుకునేది. అలాగని అవకాశాలకు దూరం కాలేదు. 'అక్కా' అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఇప్పుడు ఏకంగా రాక్ స్టార్ రణబీర్ కపూర్ కి జోడీగా నటించే ఛాన్సే అందుకుంది. %-%రామాయణం%-% తర్వాత రణబీర్ కపూర్ నటించనున్న చిత్రంలో హీరోయిన్ గా కీర్తి సురేష్ ని ఎంపిక చేసారు. ఆ ప్రాజెక్ట్ వివరాలు ఇంకా బయటు రాలేదు గానీ కీర్తి ఎంట్రీ మాత్రం కన్ఫమ్ అయింది. వీటితో పాటు కొన్ని కొత్త సినిమాలకు సంబంధించి స్టోరీలు కూడా విందట. కీర్తి బాలీవుడ్ ప్రయత్నాలు మొదలు పెట్టిన ఏడాదిలోనే ఇదంతా జరగడం విశేషం. అయితే కీర్తికి ఆంటోని తట్టిల్ ని పెళ్లి చేసుకోవడం కూడా కలి సొచ్చిందిగా కనిపిస్తుంది. వివాహం అనంతరం మంచి ప్రాజెక్ట్ ల్లో అవకాశాలు అందుకుంటుంది.







ఇటీవల జరిగిన ఈవెంట్‌లో చిత్రాంగద సింగ్ ఎరుపు రంగులో కాలిపోయింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com